ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 04, మార్చి 2023 16 పేజీలు



## నేత్రానందపర్వంగా సువర్ణ దివ్య వాహనాల ప్రతిష్ఠ మహోత్సవం

16లో...



# నడ్డా నోట పొంగులేటి మాట!

- దక్షిణ తెలంగాణపై ధైర్యంగా ఉండండి
- ఉగాది తరువాత మరింత ఊపు
- తెలంగాణ నేతలకు అమిత్‌షా సంకేతాలు
- పొంగులేటి పేరునూ ప్రస్తావించిన నడ్డా...?

మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై బీజేపీ భారీ ఆశలే పెట్టుకుంది. తన రాజకీయ భవిష్యత్‌పై ఓ వైపు పొంగులేటి క్యాడర్ అభిప్రాయాలు తీసుకునే పనిలో ఉండగా బీజేపీ మాత్రం ఆయన చేరికపై ధీమాగా ఉంది. మంగళవారం ఢిల్లీ వేదికగా జరిగిన తెలంగాణ ముఖ్య నేతల సమావేశంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ఉగాది తర్వాత పార్టీకి మరింత ఊపు రాబోతుందంటూ అమిత్ షా వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. దక్షిణ తెలంగాణపై ఇక ధైర్యంగా ఉండవచ్చని త్వరలో కీలక నేతల చేరికలుంటాయని భరోసా ఇచ్చినట్లు సమాచారం. అమిత్ షా కీలక నేతలు అని మాత్రమే సరిపెట్టుకోగా పార్టీ అధ్యక్షులు నడ్డా మాత్రం తెలంగాణకు చెందిన ఓ కీలక నేత వద్ద పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేరికపై సంకేతాలిచ్చినట్లు తెలుస్తోంది.

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

2లో...



## కేంద్రం బాదుడుపై భగ్గుమన్న బీఆర్ఎస్

- గ్యాస్ ధరల పెంపుపై జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు
- ఖమ్మంలో పాల్గొన్న మంత్రి అజయ్ కుమార్
- రోడ్డుపై వంటా వార్పు, ధర్నాలు, రాస్తారోకోలు

కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉమ్మడి జిల్లాలో ఆందోళనా కార్యక్రమాలు నిర్వహించారు. మంత్రి పువ్వాడ అజయ్‌తో పాటు ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన తెలిపారు. ఖమ్మం నగరంలో కట్టెల పొయ్యిపై వంటా వార్పు నిర్వహించారు. మంత్రి పువ్వాడ అజయ్ స్వయంగా వంట చేశారు. గ్యాస్ కటౌట్లతో నిరసన వ్యక్తం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని నాయకులు పిలుపునిచ్చారు.





వివరాలు లోపలి పేజీల్లో...

## ఇంటర్మీడియట్ పరీక్షలకు 35 కేంద్రాలు ఏర్పాటు

- పరీక్షల విధులు నిర్వహించే సిబ్బంది విధులు అత్యంత ప్రధానమైనవి
- ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు
- ఫస్ట్ ఇయర్‌లో 10,363 మంది, సెకండ్ ఇయర్‌లో 9504 మంది విద్యార్థులు
- 16 పోలీస్ కేంద్రాల్లో పరీక్షా పత్రాలు భద్రం
- అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు



2లో...

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 3 – ప్రభాతవార్త:

ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణలో విధులు నిర్వహించే సిబ్బంది విధులు అత్యంత కీలకమైనవని అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఐడీవోసీ కార్యాలయంలో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణపై పోలీస్, వైద్య,



2లో...

## పాఠశాల భవనంపై నుంచి పడి విద్యార్థినికి తీవ్ర గాయాలు

- ఖమ్మం నగరంలోని శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో ఘటన
- పాఠశాలపై విద్యార్థుల దాడి.. ఫర్నీచర్ ధ్వంసం

ఖమ్మం విద్యావిభాగం, ప్రభాతవార్త పాఠశాల భవనంపై నుంచి పడిపోవడంతో విద్యార్థినికి తీవ్ర గాయాలైన సంఘటన ఖమ్మంలో చోటుచేసుకుంది. నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ ప్రాంతంలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో పాఠశాలలో

# నడ్డా నోట పొంగులేటి మాట!

**(మొదటి పేజీ తరువాయి..)**

పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాజకీయ భవితవ్యంపై రోజుకో ఊహాగానం ఊరేగుతూనే ఉంది. వేరే పార్టీలో చేరడం కాకుండా సొంత పార్టీ పెట్టబోతున్నారంటూ కూడా గత రెండు రోజులుగా ప్రచారం ఊపందుకుంది. అయితే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అభిమానుల అభిప్రాయాలు సేకరించే పనిలో భాగంగా ఆత్మీయ సమ్మేళనాలతో పొంగులేటి జిల్లాను చుట్టేస్తున్నారు. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో క్యాంపు కార్యాలయాలను ఏర్పాటు చేస్తూ అందరికీ అందుబాటులో ఉండే ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అయితే ఇప్పటికే బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పిన పొంగులేటి ఆ పార్టీతో తమకు జరిగిన అన్యాయం గురించి క్యాడర్ నాడిని పరిశీలించే పనిలో ఉన్నారు. ఇంతకు మించి పార్టీ మార్పుపై పొంగులేటి శిబిరం నుండి ఎటువంటి సంకేతాలు రావడంలేదు. కాగా నియోజకవర్గాలలో నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనాల అనంతరమే క్యాడర్ అభిప్రాయాలను పరిగణంలోకి తీసుకొని పొంగులేటి కీలక ప్రకటన చేసే అవకాశం కనిపిస్తుంది.

ఇప్పటి వరకు అనేక రాజకీయ పార్టీల పెద్దలు పొంగులేటికి ఆహ్వానాలు పంపడమే గాక ఇప్పటికే కొందరు ప్రముఖులు ఆయనపై ఒత్తిడి కూడా పెంచుతున్నట్లు తెలుస్తోంది. అయితే పొంగులేటి మాత్రం మౌనంగానే తన రోజువారీ పర్యటనల్లో బిజీ అయిపోయారే తప్ప ఫలానా పార్టీలో చేరబోతున్నామంటూ ఎక్కడా నోరు విప్పలేదు. ఈ నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీలు పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై భారీ ఆశలే పెట్టుకోగా కొన్ని పార్టీలు ఇప్పటికే ఆశలు కూడా వదులుకున్నాయి. అదలా ఉండగా మంగళవారం తెలంగాణ బీజేపీ నేతలతో ఢిల్లీలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో బీజేపీ చీఫ్ నడ్డా, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాలు కీలక వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తుండటం బీజేపీ సర్కిళ్లలో హాట్ టాపిక్‌గా మారాయి. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఈ సమావేశం జరుగుతుండగానే కొద్ది సమయం సమావేశం నుండి వెళ్లిపోయిన నడ్డా, అమిత్‌షాలు తిరిగి సమావేశాన్ని ప్రారంభించిన క్రమంలో దక్షిణ తెలంగాణపై ధైర్యంగా ఉండండి అంటూ వ్యాఖ్యానించినట్లు సమాచారం. ఉగాది తర్వాత మన పార్టీకి మరింత ఊపు రాబోతుందంటూ కూడా అమిత్‌షా అన్నట్లు తెలుస్తుంది. అయితే తెలంగాణలో బీజేపీకి కీలకంగా ఉన్న ఓ నేత వద్ద బీజేపీ జాతీయ అధ్యక్షులు నడ్డా మాత్రం పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేరును ప్రస్తావించినట్లు సమాచారం. మరోవైపు కొందరు కీలక నేతలు పార్టీలో చేరబోతున్న తరుణంలో విభేదాలు వీడి అందరినీ కలుపుకుపోవాలని కూడా దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది.

అదలా ఉండగా బీజేపీ పెద్దల నోట పొంగులేటి, దక్షిణ తెలంగాణ ప్రస్తావన రావడం వెనుక పొంగులేటి చేరికపై ఆ పార్టీ పెట్టుకున్న ఆశలకు అద్దం పడుతోంది. మరో వైపు ఈ విషయంలో బీజేపీ అధిష్ఠానమే శ్రీనివాసరెడ్డితో మంతనాలు జరిపినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినా రాకపోయినా పొంగులేటిని, ఆయన అనుచరులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని స్పష్టమైన హామీ కూడా ఇచ్చినట్లు సమాచారం. అయితే ఆ హామీ పట్ల పొంగులేటి సానుకూలంగా ఉన్నారని భావించి బీజేపీ పెద్దలు ఢిల్లీ వేదికగా ఆయన పేరును ప్రస్తావించారా లేక పొంగులేటి నుండి మాట తీసుకున్నాకే ఈ వ్యాఖ్యలు చేశారా అన్నది తెలియాల్సి ఉంది.

# పాఠశాల భవనంపై నుంచి పడి విద్యార్థినికి తీవ్ర గాయాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

పదో తరగతి చదువుతున్న సాయిశరణ్య ప్రమాదవశాత్తు పాఠశాల మూడో అంతస్తు నుంచి కిందపడింది. దీంతో తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన పాఠశాల సిబ్బంది విద్యార్థినిని హుటాహుటిన స్థానిక ఆస్పత్రికి తరలించారు. అయితే యాజమాన్యం వేధింపుల వల్లే విద్యార్థిని భవనంపై నుండి దూకిందని ఆరోపిస్తూ విద్యార్థి సంఘాలు ఆందోళన చేపట్టాయి. కొందరు విద్యార్థులు ఆగ్రహంతో పాఠశాలపై దాడికి పాల్పడి ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు 35 కేంద్రాలు ఏర్పాటు

**(మొదటి పేజీ తరువాయి..)**

మున్సిపల్, పంచాయతీ, విద్యుత్, పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్, స్క్వాడ్ అధికారులు, అదనపు చీఫ్ సూపరింటెండెంట్లు, పరీక్షా కేంద్రాల ప్రిన్సిపాల్స్‌తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నెల 15వ తేదీ నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరుగనున్న ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు 35 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. 35 కేంద్రాలను 15 జోన్లుగా విభజించి పటిష్టమైన ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. ప్రథమ సంవత్సరంలో 10,363 మంది, ద్వితీయ సంవత్సరంలో 9504 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని అన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో నిశిత పరిశీలనకు సీసీ కెమేరాలు ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. ప్రతి చీఫ్ సూపరింటెండెంట్ రూములలో సీసీ కెమేరాలు ఏర్పాటు చేయాలని, 12 ప్రైవేట్ కళాశాలల కేంద్రాలకు అదనంగా 12 మంది అదనపు చీఫ్ సూపరింటెండెంట్లను విధులు నిర్వహించనున్నట్లు చెప్పారు. 16 పోలీస్ కేంద్రాల్లో పరీక్షా పత్రాలను భద్రపర్చనేన్నట్లు చెప్పారు. 35 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 35 మంది డిపార్ట్‌మెంట్ అధికారులు విధులు నిర్వహిస్తారన్నారు. మూడు సిట్టింగ్ స్క్వాడ్స్, ఐదు కస్టోడియన్స్‌ను నియమించినట్లు చెప్పారు. 520 మంది ఇన్విజిలేటర్లకు విధులు కేటాయించామని, పరీక్షా కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటుతో పాటు తగినన్ని మందులను, ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచాలని, సీహెచ్‌సీ ఆస్పత్రుల్లో అత్యవసర వైద్య సేవలకు వార్డులను సిద్ధంగా ఉంచాలన్నారు. మున్సిపాలిటీ, పంచాయతీ అధికారులు పరీక్షా కేంద్రాల్లో పారిశుధ్య పనులు చేయించాలన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, ఇందుకోసం బస్సులను ఏర్పాటు చేయాలని చెప్పారు. సెల్, ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్షా కేంద్రాలలోకి అనుమతించవద్దని అన్నారు. విద్యార్థులు ఏదేని సలహాలు, సూచనల కోసం ఏర్పాటు చేయబడిన కంట్రోల్ రూమ్ నంబర్లు 9493969965, 7997994366 నంబర్లకు సంప్రదించాలని చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచనారాణి, చీఫ్ సూపరింటెండెంట్లు, శాఖా అధికారులు, పరీక్షా కేంద్రాల ప్రిన్సిపాల్స్, ఉప వైద్యాధికారి సుకృత, సీఎ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశానికి మోడీ ప్రధాని కావడం మన దురదృష్టం

**ఆదాయానికి లబ్ధి చేకూర్చేందుకు సిలిండర్లపై రూ. 50లు ధర పెంపు**

**పెరిగిన ధరలు తగ్గించే వరకు ఆడబిడ్డలు చేపట్టే ఉద్యమానికి బీఆర్ఎస్ అండగా ఉంటుంది : మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

ఖమ్మం కార్పొరేషన్, మార్చి 3, ప్రభాతవార్త



భారతదేశానికి మోడీ ప్రధాని కావడం మన దురదృష్టకరమని, 3రాష్ట్రాల్లో ఎన్నికలు పూర్తి కావడంతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మరోసారి పేద, మధ్య తరగతి ప్రజలపై ఊహించని భారాన్ని మోపిందనీ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శుక్రవారం ఆరోపించారు. ఈ సందర్భంగా గ్యాస్ సిలిండర్‌పై రూ. 50లు పెంచడం పట్ల బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా కేంద్రం ధర్నాచౌక్‌లో బీఆర్ఎస్ నగర పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొన్నారు. అనంతరం నల్లదుస్తులు, నల్లబ్యాడ్జీలు ధరించి, గ్యాస్ సిలిండర్ కటౌట్లు, సిలిండర్లతో, వంటా వార్పు నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ... ఏడాదిలో 3సార్లు గ్యాస్ ధరలు పెంచితే కనీసం ఒక్క బీజేపీ నాయకుడు కూడా మాట్లాడలేదని, సామాన్య ప్రజల బాధలు మోడీ లాంటి వాళ్ళకు ఏం తెలుస్తాయని, మొత్తం గ్యాస్ పేరుతో ఆదాని గ్యాస్‌కు కట్టబెట్టేందుకే ధరల పెంపు అని ఆరోపించారు. చిరు వ్యాపారాలు చేసుకునే వారు వినియోగించే కమర్షియల్ సిలిండర్ పై రూ. 350లు పెంచితే వారి జీవనం ఏలా సాగుతుందని, నేడు లక్షల కుటుంబాలు రోడ్డు పక్కన చిరు వ్యాపారాలు చేసుకునే వారి కుటుంబాలను పోషించుకుంటున్నారని, వారిని సైతం వదతలకుండా వారి నడ్డి విరిచేశారని ధ్వజమెత్తారు. తెలంగాణ సాధనకు గానీ, సాధించుకునేందుకు గానీ, తెలంగాణ ఉద్యమంలో గానీ ఏలాంటి సంబంధం లేని బండి సంజయ్ కూడా మాట్లాడుతాడని, కనీస అవగాహన లేకుండా నోటి నిండా తంబాకు బుక్కి సొల్లు వాగడం తప్ప నేడు మీరు రూ. 50లు ధర ఎందుకు పెంచావో చెప్పాలన్నారు. విదేశాల్లో ఉన్న నల్ల ధనంను ఒక ఏడాదిలోనే తీసుకొచ్చి ప్రజలకు జన్‌దన్ ఖాతాల్లో దన్‌దన్ మని వేస్తా అన్నావుగా ఏమైంది...? నీ జన్‌ధన్ అని ప్రశ్నించారు. ఉల్లిగడ్డల ధరలు పెంచుతున్నందుకు నిరసన తెలిపిన రైతులను ఉద్దేశించి కేంద్ర మంత్రిగా ఉన్న నిర్మలా సీతారామన్ బాధ్యతా రహితంగా నేను ఉల్లిగడ్డలు తినను అని అనడం సిగ్గు చేటన్నారు. నువ్వా తినకపోతే ధరలు పెంచేస్తారా... పాలు, పెరుగు ఆఖరికి చేనేతపై కూడా 5శాతం పన్ను విధించడం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మన్మోహన్ ప్రధానిగా ఉన్న సమయంలో గ్యాస్ దర రూ. 50లు పెంచితే ప్రస్తుత మంత్రి స్మృతి ఇరానీ నాడు పెద్ద ఎత్తున ఆందోళన చేసి గగ్గోలు పెట్టిందని, మరి ఇప్పుడు మీరు చేసింది ఏంటని ప్రశ్నించారు. ధరలు పెంచడంలో మీరు కాంగ్రెస్‌ను మించిపోయారని విమర్శించారు. ఆ మహనుబావుడి మాటలు నమ్మి సిలిండర్లు తీసుకున్నారు. కట్టెల పొయ్యి ఉన్న వారికి బలవంతంగా సిలిండర్లను అంటగట్టి మరీ పేదలను గ్యాస్‌కు అలవాటు చేసి నేడు ధరలు పెంచేశారని విమర్శించారు. ఒంటికొమ్ము శొంఠి కాయ కాబట్టి పేద కుటుంబాల సమస్యలు వాళ్ళకు తెలియవన్నారు. ప్రధాని మోడీ మిత్రుడు అదానికి జరిగిన నష్టాన్ని భర్తీ చేసేందుకే ఈ ధరల పెంపు అని, గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ నేడు దేశవ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నారన్నారు. 75సంవత్సరాల స్వతంత్ర పాలనలో సిలిండర్‌పై సంవత్సరానికి రూ. 100లు పెంచిన ఘనత కేవలం ప్రధాని మోడీకే దక్కుతుందని, బీజేపీ అధికారంలోకి రాకముందు 8సంవత్సరాల క్రితం కేవలం రూ. 410లు ఉన్న సిలిండర్ ధర ఇప్పుడు రూ. 1160లకు చేరుకుందన్నారు. స్వాతంత్ర్య భారతదేశ చరిత్రలో ఇంతగా ధరలు పెంచిన ప్రధాని ఎవ్వరు లేరనీ, గడిచిన సంవత్సరాలలో సిలిండర్‌పై రూ. 800లు పెంచిన మహనుభావుడు ప్రధాని మోడీ అని అన్నారు. ధరల పెంపు పైన దృష్టి పెట్టిన కేంద్ర ప్రభుత్వం... పేద, మధ్య తరగతి ప్రజల బాధలను పట్టించుకోవడం లేదన్నారు. ఆదానికి దోచి పెట్టేందుకు పేద మధ్య తరగతి ప్రజలపై భారాన్ని మోపారనీ, మన రక్తపు ముద్దను మోడీ గుజరాత్‌కు దోచిపెడుతున్నారన్నారు. తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉండాలని సీఎం కేసీఆర్ ఆసరా పింఛన్లు, కళ్యాణలక్ష్మీ, కేసీఆర్ కిట్స్, వ్యవసాయానికి ఉచిత కరెంటులతో... తెలంగాణలో ఆకలికేకలు లేకుండా సంక్షేమ కార్యక్రమాలు చేస్తుంటే ప్రధాని మోడీ పెట్రోల్, గ్యాస్, పప్పులు, నిత్యావసర ధరలు పెంచి దేశ ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పిచ చేస్తున్నారనీ దుయ్యబట్టారు. గ్యాస్ సిలిండర్ ధరను రూ. 1,160లు నుండి రూ. 800లకు తగ్గించాలనీ అప్పటి వరకు ఉద్యమాన్ని ఆపబోమనీ హెచ్చరించారు. గ్యాస్ పెంపు ధరలను దేశ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, పెరిగిన ధరలు తగ్గించే వరకు ఆడబిడ్డలు చేపట్టే ఉద్యమానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో ఓ వైపు సంక్షేమ పథకాలతో తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉండాలని సీఎం కేసీఆర్ చర్యలు తీసుకుంటుంటేగే... కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరుపేద, మధ్యతరగతి ప్రజల రక్తాన్ని పీలుస్తుందని అన్నారు. పెంచిన ధరలు తగ్గించేవరకు ఈ పోరాటం ఆగదనీ హెచ్చరించారు. నేడు దేశంలో ప్రజాస్వామ్యంగా ఎన్నిక కాబడిన ప్రభుత్వాలను దొడ్డి దారిన కులుస్తున్నది మోడీ ప్రభుత్వ కాదా...? అని ప్రశ్నించారు. మన రాష్ట్రం మీద కూడా విషం చిమ్మే ప్రయత్నం చేశారని కానీ దాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుగానే పసిగట్టి మీడియాకు పట్టించారని, తనకు ఉన్న సమాచారంతో అడ్డుకుని వారి కుటిల ప్రయత్నాన్ని నిరోధించగలిగారన్నారు. అందుకే దేశంలో జరగనున్న లూటీని ఆపాలంటే బీఆర్ఎస్ రావాల్సిన అవసరం ఉందన్నారు. దేశాన్ని అమ్మె సంస్కృతి నుండి కాపాడుకునే సంస్కృతి రావాలంటే బీఆర్ఎస్ రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పేద ప్రజలకు భీమాగా నిలిచి ఉన్న ఎల్‌ఐసీ సంస్థను నేడు అమ్మేసి సిగ్గులేకుండా మరిన్ని అమ్మలని చూస్తున్నారని అన్నారు.

# ప్రజలే మోడీ ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలి

**- అడ్డగోలుగా గ్యాస్ ధరలు పెంచుతున్న బీజేపీ ప్రభుత్వం**

**- ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి3 :



అడ్డగోలుగా గ్యాస్ ధరలు పెంచుతూ పేద ప్రజలపై బీజేపీ ప్రభుత్వం భారం మోపుతుందని, వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ప్రజలే బుద్ధి చెప్పాలని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నందు కేంద్రప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచడాన్ని నిరసిస్తూ నిర్వహించిన నిరసన ఆందోళన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని, ఇష్టంవచ్చినట్లుగా గ్యాస్ సిలిండర్ల ధరలు పెంచుతూ సామాన్యులపై పెనుభారాన్ని మోపుతుందన్నారు. బడా పెట్టుబడిదారులకే బీజేపీ ప్రభుత్వం కొమ్ము కాస్తుందన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలను ఇబ్బంది పెట్టే విధంగా గ్యాస్ సిలిండర్ల ధరలు పెంచిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, అన్నిరంగాల్లో మహిళల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్యాస్ ధర రూ.400 ఉంటే ఇప్పుడు రూ.1200లకు చేరిందన్నారు. అడ్డగోలుగా గ్యాస్‌ధరలు పెంచడంతో సామాన్యప్రజానీకం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన మంత్రి మోడీ పెట్రోల్, గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు పెంచి దేశప్రజల రక్తాన్ని పీల్చి పిప్పిచేస్తున్నారన్నారు. తొలుత ఆయన అంబేద్కర్ సెంటర్ నందు బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలతో కలిసి కట్టెలపొయ్యి మీద వంటచేసి నిరసన తెలిపారు.

# తాళ్లగూడెంలో వైభవంగా లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్యస్వామి ప్రతిష్ట వేడుకలు

**కామేపల్లి, మార్చి 3 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామంలో లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్యస్వామి అంకమ్మ, పోతురాజు, ద్వార పాలక ప్రతిష్ట వేడుకలను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. దేవాలయ కమిటి ఆధ్వర్యంలో భక్తులు వేడుకలను పండుగ



వాతావరణంలో నిర్వహించారు. దాతల సహకారంతో గ్రామంలో నూతనంగా ఆలయాన్ని నిర్మించి ప్రతిష్ట వేడుకలను ఘనంగా నిర్వహించారు. భక్తులు వేలాదిగా తరలివచ్చారు. వేదపండితులు జలగం భార్గవ్ అవధాని, వేదుల రామకృష్ణశర్మ, తుంగతుర్తి



వీరభద్రప్రసాద్‌శర్మలు ప్రతిష్ట వేడుకలు నిర్వహించారు. తొలుత యంత్ర ప్రతిష్టాపన చేసిన అనంతరం విగ్రహాలను ప్రతిష్టించారు. ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ వేడుకలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయాన్ని నిర్మించి వైభవంగా ప్రతిష్ట కార్యక్రమంను ఆలయ కమిటి నిర్వహించడం పట్ల అభినందనీయం అన్నారు.
దాతల సహకారం ప్రశంసనీయం అన్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గోపయ్య తిరుపతమ్మ స్వామి ఉత్సవ విగ్రహాలతో శాంతి కళ్యాణంను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. కళ్యాణ వేడుకల్లో భక్తులు దంపతుల వారీగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రతిష్ట వేడుకలలో డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, కొత్తలింగాల ఆలయ కమిటి చైర్మెన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ అంతోటి



అచ్చయ్య, కొండాయిగూడెం సొసైటి చైర్మెన్ ధనియాకుల హనుమంతరావు, దేవాలయ కమిటి ప్రతినిధులు, సభ్యులు, దాతలు, భక్తులు, గ్రామస్తుల ు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, రాజకీయ పక్షాల శ్రేణులు విరివిగా పాల్గొన్నారు.

## రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే హరిప్రియ పూజలు

**కామేపల్లి, మార్చి 3 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో నిర్వహిస్తున్న పార్వతి సమేత రామలింగేశ్వరస్వామి కళ్యాణమహోత్సవంలో ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ హరిసింగ్‌నాయక్ శుక్రవారం పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు రామలింగేశ్వరశర్మ ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన



గ్రామోత్సవంలో కూడా పాల్గొని మహిళలతో కలిసి ఎమ్మెల్యే నృత్యం చేశారు. వేడుకలతో గ్రామంలో పండుగ వాతావరణంతోపాటు ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. ఈ



కార్యక్రమంలో కొండాయిగూడెం సొసైటి చైర్మెన్ ధనియాకుల హనుమంతరావు, ఉపసర్పంచ్ కొమ్మినేని శ్రీను, ఉత్సవ కమిటి ప్రతినిధులు, సభ్యులు, పండితాపురం, కొండాయిగ ూడెం, కొమ్మినేపల్లి భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు

**-ఆర్‌అండ్‌బి రోడ్లకు రూ.16.25కోట్లు**
**-నిధుల విడుదలపట్ల సర్పంచ్‌ల మిశ్రమస్పందన**

**మధిర, మార్చి3 ప్రభాతవార్త**
మండలంలో రానున్న వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్నిరకాల చర్యలను చేపట్టడం జరిగిందని అధికారులు వెల్లడించారు. శుక్రవారం మధిర మండల పరిషత్ సాధారణ సర్వసభ్యసమావేశం ఎంపిపి మెండెంలలిత అధ్యక్షతన జరిగింది. ఎంపిపి నిర్ధేశిత సమయానికి రాకుండా రెండు గంటల ఆలస్యంగా వచ్చి సమావేశాన్ని ప్రారంభించడం పట్ల సభ్యులు తీవ్ర అసహనాన్ని వ్యక్తంచేసారు. ప్రధానంగా మండలంలో నెలకొన్న సమస్యలపై పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు నిరసన గళాన్ని వ్యక్తంచేయగా, రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీల నిధులను విడుదల చేయకుండా, అభివృద్ధి పనుల పేరుతో రూ.10లక్షలను కేటాయిస్తున్నామని పేర్కొనడం పట్ల సర్పంచ్‌లు పులిబండ్ల చిట్టిబాబు, నిడమానూరుసంధ్య, మందడపు ఉపేంద్ర, ఎంపిటిసి జయరాజు నిరసన వ్యక్తంచేసారు. ప్రభుత్వం స్థానికసంస్థలను, గ్రామసర్పంచ్‌ల పట్ల వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా ఆక్షేపించారు. సమావేశంలో ఆర్‌అండ్‌బి ఎఇ మాట్లాడుతూ మండలంలోని 6రోడ్లకు,



రెండు బ్రిడ్జి నిర్మాణాలకు గాను రూ. 16.25కోట్లు మంజూరైనట్లు, ఈపనులకు సంబందించి టెండర్‌ప్రక్రియ చేయపట్టనున్నామని తెలిపారు. విద్యాశాఖకు సంబందించి మండలంలో విద్యార్ధుల సంఖ్యకు అనుగుణంగా ఇంకా 30 అదనపు టాయిలెట్స్ అవసరం ఉన్నాయని ఎంఇవో వై.ప్రభాకర్ తెలిపారు. అలాగే 20 పాఠశాలల్లో వంటగదులు లేవని, రానున్న పరిక్షలకాలానికి సంబందించి మండలంలో పదోవతరగతి పరిక్షల నిర్వహణ, విద్యార్ధులకు ప్రత్యేక తరగతులను నిర్వహించడం చేపట్టడం జరుగుతున్నదన్నారు. మండలంలో రైతుభీమా కింద 36మంది రైతులు చనిపోగా, వీరిలో 29మంది కుటుంబాలకు బీమా సొమ్ము అందించడం జరిగిందన్నారు. యాసంగి పంటలను పూర్తిస్థాయిలో ఆన్‌లైన్‌చేయడం జరిగిందన్నారు. దెందుకూరు, మాటూరుపేట వైద్యాధికారులు పృథ్వి, వెంకటేష్‌లు మాట్లాడుతూ లక్ష్యాలకు అనుగునంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులను చేయడం జరుగుతోందని తెలిపారు. క్షేత్ర స్థాయిలో ఇంటింటి సర్వేలతో వ్యాధుల నిర్ధారణలు, ఆరోగ్యశిబిరాలను నిర్వహించడం చేస్తున్నామని, కంటివెలుగును పటిష్ఠంగా చేపడుతున్నామ న్నామని తెలిపారు. అన్ని గ్రామాలలో తాగునీరు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టితో చర్యలు చేపట్టడం జరుగుతున్నదని ఎంపివో తెలిపారు. పన్నుల వసూళ్ళకు సంబందించి రూ.96.74లక్షలు డిమాండ్ ఉండగా, రూ.44.13లక్షలు మాత్రమే వసూలు అయినట్లు తెలిపారు. సాధారణ సమస్యలతో పాటు పలు అంశాలపై అధికారులను సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ప్రశ్నించి సమాధానాలు తెలుసుకున్నారు.

## రహదారులకు రూ.16.25కోట్లు మంజూరు

**మధిరటౌన్, మార్చి3 ప్రభాతవార్త**
మండలంలోని పలు గ్రామాల రహదారులను నిర్మించేందుకు, మరమ్మత్తులకు గాను రూ.16.25కోట్లు విడుదల అయినట్లు ఆర్‌అండ్‌బి ఎఇ రాజేష్ తెలిపారు. మధిర నుండి అంబారుపేట నిదానపురం గ్రామానికి ఉన్న రహదారి నిర్మాణానికి గాను రూ.1.47కోట్లు, మడుపల్లి-బయ్యారం-మోటమర్రి రహదారికి రూ.3.35కోట్లు, నిదానపురం నుండి మాటూరుపేట మీదుగా మాటూరు వరకు రహదారి మరమ్మత్తులకు రూ.2.75కోట్లు, సిరిపురం క్రాస్‌రోడ్‌నుండి మల్లారం రామచంద్రాపురం వరకు గల రోడ్డుకురూ.2.78కోట్లు, మధిర-నందిగామరోడ్డుకు రూ.62లక్షలు, రాయపట్నం-మహాదేవపురం-ఇల్లూరు రహదారికి రూ.96లక్షలు మంజూరైనట్లు ఎఇ తెలిపారు. అలాగే మధిర నందిగామ రహదారి రాయపట్నం శివారులో కల్వర్టుకు రూ.52లక్షలు, ఇల్లూరు -కొనతమాత్కూరు మద్య కల్వర్టుకు గాను రూ.3.80కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఈపనులు టెండర్ ప్రక్రియలో ఉన్నాయని, ఈప్రక్రియ పూర్తయిన తరువాత పనులను ప్రారంభించే అవకాశం ఉన్నదని తెలిపారు.




## 13మంది పేకాటరాయళ్ళ అరెస్టు



**నేలకొండపల్లి, మార్చి 3 ప్రభాతవార్త:**
నేలకొండపల్లి గ్రామంలోని పాత బస్టాండ్ సమీపంలోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నారనే సమచారం మేరకు శుక్రవారం ఖమ్మం సిపిఎస్, టాస్క్‌ఫోర్సు పోలీసులు ఆకస్మికంగా పేకాట స్ధావరం పై దాడి చేసి 13మంది పేకాటరాయళ్ళను అదుపులోకి తీసుకుని అరెస్టు చేసారు. సదరు పేకాటరాయళ్ళ వద్ద నుంచి రూ.36వేలు నగదు, 13 ద్విచక్ర వాహనాలు, సెల్‌ఫోన్‌లు, ఒక కారు స్వాధీనం చేసుకుని నేలకొండపల్లి పోలీసులకు అప్పగించారు. స్ధానిక పోలీసులు పేకాటరాయళ్ళ పై కేసు నమోదు చేసారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు







**అశ్వారావుపేట రూరల్, మార్చి 3 ప్రభాతవార్త:**
రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలైన సంఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. నారాయణపురం గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు అశ్వారావుపేటలో పనులు ముగించుకొని తిరిగి స్వగ్రామంకు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా వినాయకపురం గ్రామ శివారులో ఎదురుగా వచ్చిన వాహనం అదుపుతప్పి ఢీ కొట్టింది. దీంతో ద్విచక్రవాహనంపై ఉన్న చందా నాగేశ్వరావు, హనుమంతరావు, సుబ్బారావులకు తీవ్ర గాయాలు కాగా అశ్వారావుపేట వైద్యశాలకు తరలించారు. ఇక్కడ ప్రాధమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం అవసరం కాగా అంబులెన్స్ ద్వారా ఖమ్మం వైద్యశాలకు తరలించారు.

## రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి

**అశ్వారావుపేట రూరల్, మార్చి 3 ప్రభాతవార్త:**
రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మరణించిన



సంఘటన శుక్రవారం తెల్లవారుజామున స్థానిక ఆంధ్రా, తెలంగాణ సరిహద్దు చెక్‌పోస్టు వద్ద జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జీలుగుమిల్లి మండలంకు చెందిన చాపర్ల నారాయణమూర్తి(42) అనే ఉపాధ్యాయుడు సరిహద్దు చెక్‌పోస్టు ప్రాంతంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో ఆయన అక్కడికక్కడే మరణించాడు. పోలీస్‌లు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


IN THE COURT OF THE HON'BLE V ADDL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT : L.B. NAGAR
O.S. No. 130 of 2023

Between:
Smt. Anumoju Shailaja & others ...Plaintiffs
AND
Mandal Revenue Officer & All concerned ...Defendants

To
All Concerned

NOTICE

Please take notice that the above named Plaintiff filed the above suit against the Defendants for Declaration of title and declare the plaintiff are the Legal Heir of Late Nandigama Grurubrahma Chary who is the absolute owner and possessor of the suit schedule properties, Flat Bearing Flat No.304, in 3rd Floor, of Sri Sai Enclave extent of 1015 Sq.Fts, (including common area) along with undivided shares of land adm. 31.15 sq.yards, equivalent to 26.04 sq.mtrs, out of 623 sq.yards in the Premises No. 23-80/8 and 23-08/7 on Plot No. 1/1 and 133, situated at Krishnaveni Nagar, Gaddiannaram Village, Saroomagar Mandal, R.R. District. bounded by North: Open to Sky, South : Plot No.303, East: Lift, Corridor and thereafter Flat No.302, West: Open to Sky fencing 30 Feet Road, and also Open Plot adm. 115.50 Yards, equivalent to 96.57 Sq.Mtrs, situated at Burahanpuram Village, Khammam Mandal, and Municipality, Khammam District, T.S. bounded by North: House of Thati Narsaiah, South: Open Place of Vepuri venkata Ramana, East: Road, West: House of Putlibegum.
The above matter is posted on 16.03.2023 for your appearance either by you personally or through your counsel on the above said date before Hon'ble V Addl. Junior Civil Judge, R.R.District, at L.B.Nagar, If any of you have any objections, claim, title or interest over the suit schedule property you may appear before the above mentioned court on 16-03-2023 at 10:30 a.m. either in person or through an Advocate, otherwise the Hon'ble Court will proceed with the matter in your absence.

//By Order of the Court//
Sd/- SANTHOSH MANNE
Advocate
O/o H.No.2-4-125/M/27, Sri Sri Nagar, Mallikarjuna Nagar, Uppal, Medchal Malkajgiri District. Cell: 9959991048.




# పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన

భద్రాచలం, ప్రభాతవార్త :

హిందూ ఉన్మాద బిజేపీ పాలనలో ఆదివాసీ, దళిత మహిళలకు జరుగుతున్న అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో శుక్రవారం భారీ ప్రధర్శన నిర్వహించారు. అనంతరం ఆర్‌డీవోకు వినతిపత్రం అందజేశారు. 5వ షెడ్యూల్ ఏరియాలో నివాసం ఉంటున్న ఆదివాసీ, దళిత నిరుపేద మహిళలకు డబుల్‌బెడ్‌రూంలు కట్టించాలని, గోదావరి ముంపుకు గురైన 28వేల మంది ప్రజలకు సురక్షిత ప్రాంతంలో గృహాలు నిర్మిస్తామని, 2022 జూలై 17న భద్రాచలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా పీవోడబ్ల్యూ ఏ.నిర్మల మాట్లాడుతూ .. 262/బీ సర్వే నెంబర్ (పుష్కర ఘాట్‌కు




ఎదురుగా) సారపాక రెవెన్యూ పరిధిలో ఉన్న భూమిని ఇంటి స్థలాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ఇంటి స్థలాల పోరాటానికి లక్ష్మీదేవీపల్లి జడ్పీటీసీ మేరెడ్డి వసంత మద్దతు తెలుపుతూ ప్రసంగించారు. మహిళాభివృద్ధిని దెబ్బతీస్తూ స్త్రీ, పురుష అసమానత్వాన్ని పెంచి పోషించే బీజేపీ బ్రాహ్మణీయ పితృస్వామిక పాలనకు వ్యతిరేకంగా పోరాడుదామని పిలుపునిచ్చారు. పీవోడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దగోని ఆదిలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇండ్ల సాధన పోరాట కమిటీ నాయకురాలు సున్నం భూలక్ష్మి, ఏఐకేఎంఎస్ అధ్యక్షులు బానోతు ఉక్లా, పీవోడబ్ల్యూ జిల్లా నాయకులు జాడి మంజుల, పోరాట కమిటీ నాయకురాలు కుర్సం సుజాత, చిడెం ప్రశాంత్, గొగ్గెల ఎర్రన్న, రమణ, బండ్ల మునెమ్మ, కుంజా మణి, ఈర్ప లక్ష్మి, బట్టు లక్ష్మి, కే.లక్ష్మి, కుర్సం భద్రమ్మ, పీడీఎస్ జిల్లా అధ్యక్షులు ఏ.సాంబ, కోశాధికారి జే.గణేష్, సభ్యులు ప్రణ్, తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చికుక్క దాడిలో ముగ్గురికి గాయాలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ పంచాయతీ పరిదిలోని మిల్లు సెంటర్ ఏరియాలో ఓ మహిళ ఇద్దరు యువకులను పిచ్చికుక్క గాయపరిచిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి గాయాలు పాలైన ఇద్దరు యువకులు ఓ మహిళా స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స చేయించుకున్నారు. ఇటీవల కాలంలో కుక్కలు మనుషులపై దాడి చేయడం జరుగుతుంది. ఒకవైపు జంతు ప్రేమికులు ప్రేమించాలని చెబుతున్నారు. మరోవైపు పిచ్చి కుక్కలు మనుషులపై దాడి చేసి కరుస్తున్నాయి. రాబిస్ వ్యాధి రాకుండా ముందస్తుగా కుక్కలను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## పెరిగిన గ్యాస్ ధరలు తగ్గించాలని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీశాఖ మంత్రి కేటిఆర్ పిలుపు మేరకు భద్రాద్రికొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరకు వ్యతిరేకంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, పీఏసీఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, సర్పంచ్ సిరిపురపు స్వప్న, కోయగూడెం సర్పంచ్ తుపాకుల రామలక్ష్మి, వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, ప్రధాన కార్యదర్శి జక్కం సుబ్రహ్మణ్యం, మండల ఉపాధ్యక్షులు మొండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, పినపాక నియోజకవర్గ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లకోటి పూర్ణ, ఏఎంసీ డైరెక్టర్ బానోతు శ్రీనునాయక్, బీసీ సెల్ అద్యక్షులు చేతుల వీర్రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు వలదశు సలాయ, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు గుల్ మహ్మద్, సారపాక టౌన్ ప్రెసిడెంట్ కొనకంచి శ్రీను, సారపాక టౌన్ యూత్ ప్రెసిడెంట్ చైతన్యరెడ్డి, ప్రధాన కార్యదర్శి భూక్య చిరంజీవి, బూర్గంపహాడ్ టౌన్ ఎస్సి సెల్ అధ్యక్షులు మందప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుమ్మరపల్లి నాగరాజు, బీసీ నాయకులు బెజ్జంకి కనకాచారి, చుక్కపల్లి బాలాజీ, బిట్ర సాయిబాబు, మాజీ జడ్పీటీసీ భూపాల నర్సింహారావు పాల్గొన్నారు.

## ధ్వజస్థంబానికి ప్రత్యేక పూజలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలం ఇరవెండిలో ధ్వజస్థంబానికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవాలయంలో ఈ నెల 6న ధ్వజ స్థంభ ప్రతిష్ట చేయనున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం గ్రామంలో ధ్వజస్థంబాన్ని ఊరేగించారు. వీధుల గుండా యాత్ర నిర్వహించడంతో భక్తులు దర్శించుకుని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇరవెండి మాజీ ఎంపీటీసీ సభ్యులు వల్లూరిపల్లి వంశీకృష్ణ, ఇరవెండి సర్పంచ్ కొర్సా లక్ష్మి, మాడపాటి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



## నిధులు మంజూరు చేయాలని ఐటీసీ యూనిట్ హెడ్ మహంతికి వినతి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామపంచాయతీలోని ఎన్‌హెచ్ రోడ్డు నుండి గుట్ట లక్ష్మీపురం వెళ్ళే రోడ్డుకు ఇరువైపుల సీసీ డ్రైన్ మంజూరు చేయాలని సర్పంచ్ సోంపాక నాగమణి, ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డిలు, సారపాకలో ఐటీసీ యూనిట్ హెడ్ మహంతిని మర్యాదపూర్వంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. పుష్పగుచ్చాలు అందజేసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. లక్ష్మీపురం గ్రామ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని కోరారు.

## వంట గ్యాస్‌ధరలను తగ్గించాలి

### -కేంద్ర ప్రభుత్వం, నరేంద్రమోడీ దిష్టిబొమ్మ దగ్ధం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్రంలో ఉన్న బిజేపీ ప్రభుత్వం సామాన్య మానవుడి నడ్డివిరిచేలా గ్యాస్ ధరలను పెంచిందని బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆరోపించింది. అందుకు నిరసనగా మండల కేంద్రం లక్ష్మీనగరంలోని ప్రధాన రహదారిపై బిజేపీ ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిష్టిబొమ్మను శుక్రవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ .. బిజేపీ ప్రభుత్వం వచ్చిన తరువాత 9 సంవత్సరాలలో అనేక పర్యాయాలు గ్యాస్ ధరలను పెంచుకుంటూ వెళ్ళిందని, మరోసారి రూ.50 వంట గ్యాస్ ధరను పెంచి సామాన్యుడిపై అధిక భారం మోపిందని ఆయన దుయ్యబట్టారు. రానున్న రోజుల్లో దేశ ప్రజలు బిజేపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసులక్ష్మి, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కణితి రాముడు, ఎండీ జానిపాషా, ఎంపీటీసీ తెల్లం భీమరాజు, సర్పంచ్‌లు మట్టా వెంకటేశ్వరరావు, తెల్లం రామకృష్ణ, భూక్యా చందు, పార్టీ నాయకులు కణితి లక్ష్మణ్, కణితి రాజమ్మ, దామెర్ల శ్రీనివాసరావు, మోత్కూరి శ్రీకాంత్, జుంజురి జైసింహా, కెల్లా శేఖర్, కొత్తూరి సీతారామారావు, పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం గ్యాస్ పై ధరలు పెంచినందుకు శుక్రవారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో బిఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అరికిల్ల తిరుపతిరావు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పెనుభారాలు మోపుతూ పేదల నడ్డి విరుస్తున్న పేదలను ఆర్థికంగా అనగ తొక్కుతున్న మోడీ ప్రభుత్వాన్ని ప్రజలు అసహించుకుంటున్నారని, నిరసన రూపంగా తెలియజేస్తున్నారు. పెంచిన గ్యాస్ ధరలు మోడీ ప్రభుత్వం ఆదానీ, అంబానీలకు దోశ పెడుతుంది తప్ప పేద ప్రజలకు కాదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్ చింతాటి చిట్టిబాబు నర్రా రాము, మాజీ నియోజకవర్గ ఇన్చార్జి మానేయం రామకృష్ణ, మాజీ మండల ప్రెసిడెంట్ యశోద, సీనియర్ నాయకులు తిప్పన సిద్ధులు, తాళ్ల రవికుమార్, కోటగిరి ప్రమోద్‌కుమార్, చాట్ల రవికుమార్, పెద్దినేని శ్రీనివాస్, నక్కా ప్రసాద్, గ్రంథాలయం చైర్మన్ మామిడి పుల్లారావు, ఎండి.బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా మందిరంలో 4వ వార్షికోత్సవ పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

లక్ష్మీనగరం గ్రామంలో వెలసి ఉన్న శ్రీశిరిడి సాయిబాబా మందిరంలో 4వ వార్షికోత్సవ మహోత్సవ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఖాగడ హారతి, పంచామృతాలతో అభిషేకాలు, బాబా వారికి అలంకరణ, స్తోత్ర శతనామావళి పూజ, కర్పూర హారతి, తీర్థ ప్రసాదాల వినియోగం, సాయంత్రం 6 గంటలకు సంధ్యాహారతి, రాత్రి 8 గంటలకు పవళింపు హారతి తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సంకల్ప కర్త, గుడ్ల త్రివేణి, అప్పలరెడ్డి, కాంతమ్మ, నరేందర్‌రెడ్డి, సత్య,భావన, తులసి, పలువురు గ్రామపెద్దలు, ఆలయ అర్చకులు భీష్మాచార్యులు తదితరులు పాల్గొన్నారు.



# గ్యాస్ ధర పెంపుపై లింగాల ఆధ్వర్యంలో నిరసన, ప్రదర్శన

## దేశ ఆర్థికవ్యవస్థను చిన్నాభిన్నం చేసి ప్రజలపై భారం మోపుతున్న మోడి



మధిర,మార్చి3ప్రభాతవార్త

కేంద్రంలో మోడి నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి దేశ ఆర్థికవ్యవస్థను చిన్నాభిన్నం చేస్తూ దానిని సరళీకృతం చేసేందుకు సామాన్యమద్యతరగతి ప్రజలపై మోయలేని విధంగా ధరలపెంపుభారాన్ని వేస్తున్నారని జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ విమర్శించారు. శుక్రవారం బిఆర్ఎస్ రాష్ట్రవ్యాప్త పిలుపులోబాగంగా పెంచిన గ్యాస్‌సిలిండర్ ధరలను నిరసిస్తూ మధిర పట్టణ,మండలపార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. పట్టణంలోని వైస్సార్‌జంక్షన్ వద్ద గ్యాస్‌సిలిండర్‌లతో నిరసనను, కట్టెలపొయ్యిపై వంటలను చేసే కార్యక్రమం అనంతరం ప్రదర్శనగా అంబేద్కర్ సెంటర్‌కుచేరుకున్నారు. అక్కడ బిఆర్‌అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం ధర్నా నిర్వహించి కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. ఈసందర్భంగా లింగాల మాట్లాడుతూ 2014కు ముందు వరకు గ్యాస్ సిలిండర్‌పై రూ.350ల సబ్సిడీతో రూ.418కి ప్రజలకు ఇచ్చేవారని, ప్రస్తుతం సబ్సిడీలను ఎత్తివేసి ఒక్కోసిలిండర్ ధర రూ.1155కు పెంచారని అన్నారు. దేశంలో బడా పారిశ్రామికవేత్తలకు ప్రయోజనం కల్పించే విధంగా కేంద్రంలోని మోడి ప్రభుత్వం పారిశ్రామిక,వ్యవసాయ,ఉపాధి,రవాణా,సేవల రంగాలను ప్రయివేటీకరించిందని, తద్వారా అంబానీ,అదానీల వాంటి వారి చేతుల్లో దేశ ఆర్థిక వ్యవస్థను తాకట్టుపెట్టిందన్నారు. ఎన్నికలకు ముందు పెట్రోల్,డిజిల్,గ్యాస్ ధరలను నామమాత్రంగా తగ్గించి ఎన్నికల ఫలితాల తరువాత విపరీతంగా పెంచడం మోడీకి పరిపాటిగా మారిందన్నారు. దేశంలోని ప్రజలకు అచ్చేదిన్(మంచిరోజులు) వస్తున్నాయని చెపుతున్న మోడి ప్రజలపై మోయలేని భారాలను వేస్తూ బతుకేభారంగా చేసి సామాన్యుడు సచ్చేదిన్ ల దిశగా మోడిపాలన కొనసాగుతోందని విమర్శించారు. దేశంలో బిజెపి పాలన ప్రజాస్వామ్య విలువలకు చరమగీతం పాడుతోందని, దీనివలన దేశభద్రతకు, భవిష్యత్‌కు ముప్పు ఏర్పడనున్నదని కమల్‌రాజ్ పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు ఓటుద్వారా కేంద్రంలోని బిజెపి పాలనకు చరమగీతం పాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమాల్లో బిఆర్ఎస్ మండల,పట్టణ బాద్యులు కనుమూరివెంకటేశ్వరరావు, అరిగెశ్రీను, బొగ్గులభాస్కర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మొండితోకలతజయాకర్,వైస్‌పర్సన్ శీలంవిద్యాలతవెంకటరెడ్డి, ఎంవివి లలిత,కౌన్సిలర్‌లు మల్లాదివాసు,ఇక్బాల్, వైవి.అప్పారావు,ధీరావత్‌మాధవి,గద్దలమాధురి, నాయకులు, ఎంపిటిసిలు,సర్పంచ్‌లు పలువురు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ మండల కన్వీనరగ్గా శిరీష

ఎర్రుపాలెం, మార్చి 3, ప్రభాతవార్త :



స్థానిక బీఆర్ఎస్ పార్టీ ఆఫీసులో జరిగిన సమావేశంలో ఎర్రుపాలెం మండలం బీఆర్ఎస్ పార్టీ మహిళా మండలి మండల కన్వీనర్‌గా పులి శిరీష, మండల కార్యదర్శిగా తోమంద్రు సరోజిని నియమించినట్లు మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు, కార్యదర్శి యన్నం శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. మాపై నమ్మకం ఉంచి మాకు మహిళా మండలి కన్వీనర్‌గా కార్యదర్శిగా బాద్యతలు అప్పజెప్పిన మంత్రివర్యులు పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీ నామ నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధుసూధన్‌రావు, తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ డివలప్‌మెంట్ కొండబాల కోటేశ్వరరావు, మధిర నియోజకవర్గ ఇన్‌చార్జీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణలను ముఖ్యంగా అభినందిస్తూ పార్టీని మయుందకు నడుపుతూ మండలంలో మహిళా మండలి కూడా ఒక బలమైన శక్తిగా తయారు చేయాలని ఆలోచనతో పైన పెద్దల సూచనలతో మాకు మండల మహిళా మండలి కన్వీనర్‌గా కార్యదర్శిగా అవకాశం కల్పించిన మా మిత్రులు, శ్రేయోభిలాషులు మాఅన్న పంబి సాంబశివరావు, కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డిలు హృదయపూర్వకమైన ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపి పార్టీ అంకితభావంతో రెట్టింపు ఉత్సాహంతో మా వంతుగా పార్టీకి అభివృద్దికి కృషి చేస్తామని తెలియజేస్తూ మమ్ములను నియమించిన పెద్దలందరికి పేరు పేరునా హృదయపూర్వకమైన ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటింటికి తెలుగుదేశం ప్రారంభం



బోనకల్, మార్చి 3, ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి రాష్ట్రంలో చేపట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్ర అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్ళటానికి ఇటీవల తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని చొప్పకట్లపాలెం, చిరునోముల గ్రామాలలో మధిర నియోజకవర్గ కో ఆర్డినేటర్ డా॥ వాసిరెడ్డి రామనాథం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా డా॥వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ.... గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడానికి రూపొందించడం జరిగినదని, ఈ కార్యక్రమంలో భాగంగా నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్ళి బొట్టు పెట్టి కరపత్రాలు పంచుతూ సభ్యత్వాలను చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో దిగ్విజయంగా పూర్తి చేయాలని, 2దశాబ్దాల పాటు తెలుగుదేశం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ, మధిర మండల కన్వీనర్ మల్లాది హన్మంతరావు, తెలుగుదేశం జిల్లా నాయకులు భాగం రమేష్, నందమూరి సత్యనారాయణ, మైనేని రవికుమార్, మండల నాయకలు ఏసుపోగు నాగేశ్వరరావు,, మండేపూడి గోర్కే, మండిపూడి మోహన్‌రావు, సుబ్బారావు, చిరునోముల గ్రామ నాయకులు నాగమల్లేశ్వరరావు, కరివేద పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి: సీపీఐ



బోనకల్, మార్చి 3, ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని శుక్రవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా 2020 నుండి 2023వరకు ప్రభుత్వం ఇప్పటికే 6సార్లు గ్యాస్ ధరలు పెంచిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యూపీఏ 2 ప్రభుత్వంలో కూడా అయినప్పటికి గ్యాస్ ధర పెరగలేదని ప్రభుత్వమే ఆ నష్టాన్ని భరించిందన్నారు. రూ. 50లు గ్యాస్ ధర పెరిగినందుకు బీజేపీ నాయకురాలు స్మృతి ఇరానీ అప్పటి ప్రధానమంత్రికి గాజులు, చీరా పంపించారని, కానీ ఇప్పుడు ఏకంగా రూ. 1,116లుకు గ్యాస్ ధర పెరిగినప్పుడు ఆమె ఎక్కడున్నారని ఆయన విమర్శించారు. బీజేపీ కార్పొరేట్ల ప్రభుత్వమే కానీ పేద ప్రజలకు ఏ మాత్రం ఉపయోగపడటం లేదని ఆయన విమర్శించారు. మధ్య తరగతి ప్రజలను పేద ప్రజలుగా, పేద ప్రజలను నిరుపేదలుగా, నిరుపేదలను నిరాశయులుగా చేసే పనిలో మోడీ ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ల ఆదాయం పెంచడానికి మోడీ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మహాతంగి శ్రీనివాసరావు, గుడితే కృష్ణ, కలకోట మత్స్య సహకార సంఘం అధ్యక్షులు బాలుగురి అచ్చయ్య, యంగల కేరి, ఏఐఎస్ఎఫ్ నాయకులు యంగల ఉజ్వల చరణ్, మహిళా నాయకురాలు యంగల కృష్ణవేణి, యంగల వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలపై వంట గ్యాస్ పిడుగు



బోనకల్, మార్చి 3, ప్రభాతవార్త :

న్యూడెమోక్రసీ ప్రగతిశీల మహిళ్యా సంఘం పీవోడబ్ల్యు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పెంచి వంట గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ లక్ష్మీపురం గ్రామ సెంటర్‌లో గ్యాస్ బండలు బమటపెట్టి నిరసన తెలియజేస్తూ కట్టెల పొయ్యి పైన వంట చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు ఎం గిరి మాట్లాడుతూ... 2014 సంవత్సరంలో గ్యాస్ ధర రూ. 450లు ఉందని నేడు బీజేపీ ప్రభుత్వం ఆధికారంలోకి వచ్చిన తర్వాత 14సార్లు గ్యాస్ ధరలు పెంచి నేడు రూ. 1200లు చేసిందని ఆరోపించారు. సామాన్యులు వాడుకునే వంట గ్యాస్ ధరలు ఈ రకంగా పెంచితే భవిష్యత్తులో పేదలందరూ కూడా కట్టెల పోయ్యి మీదనే వంట చేసుకుని పరిస్థితులు దాపరించాయని ఆయన విమర్శించారు. వంట గ్యాసుపై గతంలో ఉన్న సబ్సిడీలు కూడా రద్దు చేస్తున్నారని పేదలకు మాత్రంరూ. కోట్ల కోట్లు రాయితీలు ఇస్తున్నారని వారి అప్పులు కూడా రద్దు చేస్తున్నారని సామాన్య ప్రజలపై భారాలు మోపుతున్నారని విమర్శించారు. వాణిజ్య వినియోగ దారుల వంటగ్యాస్ రూ. 350లు పెంచా రని, ఈ ధరల వల్ల పేద ప్రజలకి ఎటు చూసినా నష్టమన్నారు. మార్చి 8అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపకుం టున్యన నరేంద్రమోడీ ప్రభుత్వం మహిళలకు కానుక ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు పెంచకుండా ఎన్నికలైన తర్వాత ఈశాన్య రాష్ట్రాలుఎన్నికలు ఫలితాలు వచ్చిన వెంటనే పెంచారని ఆరోపించారు. ఇది పేద ప్రజలను మోసం చేయడమే తప్ప మరొకటి కాదన్నారు. ఇప్పటికే ప్రజలు నిత్యావసర వస్తు ధరలు పెరిగి కొనలేని పరిస్దితిలో జీవనం కొనసాగిస్తున్న ఈ తరుణంలో గ్యాస్ ధర పెంచడం అన్యాయం. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం మండల నాయకురాలు జానకమ్మ, రమ, కృష్ణవేణి, రాణి, ఆదిలక్ష్మీ, రజిని, కృష్ణవేణి, పార్టీ గ్రామ నాయకులు పెద్దప్రోలు వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, గోవిందరావు, వీరబాబు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ నిరసన

బోనకల్, మార్చి 3, ప్రభాతవార్త :

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు జిల్లా పరిషత్ చైర్మన్, మధిర ఇన్‌చార్జీ లింగాల కమల్‌రాజు శుక్రవారం ఆదేశానుసారం కేంద్రం అడ్డగోలుగా నోటికొచ్చిన అంకెను పెంచుకుంటూ పోతున్న గ్యాస్ సిలిండర్‌ల ధరల పెంపుపై శుక్రవారం బోనకల్ మండల కేంద్రం ఖమ్మం క్రాస్ రోడ్డు సెంటర్‌లో మహిళలతో పాటు నిరసన వ్యక్తంచేసిన రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరారవు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ఎం గిరి, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## డబుల్‌బెడ్‌రూం ఇళ్ల కేటాయింపులో దివ్యాంగులకు అన్యాయం చేస్తే సహించం

పాల్వంచ, మార్చి 3 - ప్రభాతవార్త:



డబుల్‌బెడ్‌రూం ఇళ్ల కేటాయింపులో దివ్యాంగులకు అన్యాయం చేస్తే సహించేది లేదని టీవీపీఎస్ అధ్యక్షుడు గుండపనేని సతీష్ అన్నారు. గురువారం పాల్వంచలో హడావుడిగా సగం పూర్తి అయిన డబుల్‌బెడ్‌రూం ఇళ్ల కోసం డ్రా నిర్వహించారని, ఇందులో దివ్యాంగులకు రావాల్సిన న్యాయబద్ధమైన ఐదు శాతం వాటాను కేటాయించకపోవడం దుర్మార్గమని అన్నారు. ఈ మేరకు పాల్వంచ తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో దివ్యాంగులకు ప్రత్యేక పద్ధతి ద్వారా ఇళ్లను కేటాయిస్తామని చెప్పగా ఆశగా దివ్యాంగులు తహసఈల్దార్ కార్యాలయానికి వచ్చారు. అక్కడున్న అధికారులు నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో వారు ఆందోళన చేరశారు. సామాన్యుడికి సైతం ఇల్లు కట్టుకోవడం సాధ్యం కాని ఈ రోజుల్లో దివ్యాంగులకు ఇళ్లు కట్టుకోవాలనన్న ఆలోచన కూడా రాదని, అలాంటిది మొదటిగా దివ్యాంగులకు ఆత్మగౌరవంగా జీవించేలా డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని అనేక పోరాటాల పలితంగా ఐదు శాతం ఇళ్లు ఇవ్వాలని జీవో తెచ్చినప్పటికీ అధికారులు దాన్ని అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. దివ్యాంగులకు రావాల్సిన ఇళ్లను వారికే కేటాయించాలని కోరారు. అబ్దుల్ నహీం, శ్రీను, ఆల్తాఫ్, రాంబాబు, ఫాతిమా, జురుబాబు, స్వప్న, సునీత, గోపి పాల్గొన్నారు.

## గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన

### - మోడీ హటావో దేశ్ బచావో అంటూ నినాదాలు

చండ్రుగొండ, మార్చి 3 - ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా గ్యాస్, నిత్యావసర ధరలు పెంచడాన్ని నిరసిస్తూ రాష్ట్ర ఐటీ శాఖా మంత్రి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆదేశాల మేరకు శుక్రవారం చండ్రుగొండ, మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు జాతీయ రహదారిపై ఖాళీ గ్యాస్ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేశారు. అక్కడే కట్టెల పొయ్యి ఏర్పాటు చేసి వంటావార్పు నిర్వహించారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడినప్పుడు రూ.460 ఉన్న గ్యాస్ సిలిండర్ ధర నేడు రూ.1160 తీసుకొచ్చారని అసహనం వ్యక్తం చేశారు. దేశంలో ఉన్న నిరుపేదలందరికీ కట్టెలపై ఉన్న స్థానంలో గ్యాస్ సిలిండర్లు ఇస్తానని చెప్పిన మోడీ అందరికీ గ్యాస్ పొయ్యిలు ఇచ్చినట్లు ఇచ్చి దాని ధరలను మూడింతలు పెంచి మహిళల కళ్లల్లో కారం కొట్టి కన్నీళ్లు తెప్పిస్తున్నారని ధ్వజమెత్తారు. వాటితో పాటు నిత్యావసర సరుకుల ధరలు కూడా అమాంతం పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల అధ్యక్షుడు దారా వెంకటేశ్వరరావు, ఏడుకొండలు, రసూల్, గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, సర్పంచ్‌లు పూసం వెంకటేశ్వర్లు, బానోత్ రణ్యా, ఎంపీటీసీలు లంకా విజయలక్ష్మి, భూక్యా రాజి, ఉప సర్పంచ్ బానోత్ బాలు, మేడా మోహన్‌రావు, మాజీ జెడ్పీటీసీ జడ వెంకయ్య, ఉన్నం నాగరాజు, సత్తి నాగేశ్వరరావు, భూపతి రమేష్, బాటి రామారావు, కావూరి రమేష్, వెంకటేశ్వర్లు, ఎస్కే బాదుషా, బండి శ్రీకాంత్, మల్లె వెంకటేశ్వర్లు, గాలం రవి, అనీల్ పాల్గొన్నారు.



## పాత పాల్వంచ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సహస్ర ఘట్టాభిషేకం

### - పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

పాల్వంచ, మార్చి 3 - ప్రభాతవార్త:



పాత పాల్వంచ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో వెంకటేశ్వరస్వామికి ఘనంగా సహస్ర ఘటాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజల్లో కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. పుష్కర బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించారు. మూడవ రోజు శుక్రవారం ఆలయ పూజారి కందాల సింహాద్రి ఆనందకుమాచార్యులు నేతృత్వంలో ప్రత్యేక పూజలు చేశారు. 1008 కలశాలతో శ్రీ వెంకటేశ్వర స్వామికి సహస్ర ఘటాభిషేకం నిర్వహించారు. ప్రత్యేక ఆకర్షణగా వందలాది మంది భక్తుల నడుమ స్వామివారి పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమా దంపతులు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ఎన్ఎండీసీ జనరల్ మేనేజర్ బాబ్జీ, మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, కిలారి సుజాత, ముత్యాల రమణమూర్తి, పుష్పాల వెంకటేశ్వర్లు, రాజశేషంరాజు, చారుగుండ్ల వెంకటేశ్వర్లు, కంచర్ల రామారావులు పాల్గొన్నారు.

## పెండింగ్ తునికాకు బోనస్ వెంటనే చెల్లించాలి

ములకలపల్లి, మార్చి 3 ప్రభాతవార్త :




తునికాకు కార్మికులకు గత 2016 నుంచి పెండింగ్‌లో ఉన్న తునికాకు బోనస్‌ను వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ముదిగొండ రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములకలపల్లిలో శుక్రవారం ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ మండలంలో తునికాకు ప్రూనింగ్ పనులు వెంటనే ప్రారంభించాలని, ఏజెన్సీలో రెండో పంటగా భావించే తునికాకు కార్మికులకు తునికాకు సేకరణలో ఏదైనా ప్రమాదం సంభవిస్తే మరణించిన వారికి రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ మండల కార్యదర్శి మాలోతు రావూజా, తేజావత్ జగ్గు, గడ్డం వెంకటేశ్వర్లు, రాజా, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గరిమెళ్లపాడు నర్సరీని సందర్శించిన డీఆర్‌డీవో

చుంచుపల్లి, మార్చి 3 - ప్రభాతవార్త:

మండలంలోని ప్రశాంతినగర్ పంచాయతీలో ఉన్న గరిమెళ్లపాడు నర్సరీని డీఆర్‌డీవో పీడీ మధుసూదన్‌రాజు సందర్శించారు. అనంతరం మొక్కలకు కర్రలకు తాడు కట్టాలని, సంబంధిత ఎరువులను పిచికారి చేయాలని, తద్వారా మొక్కలు ఏపుగా పెరుగుతాయని సూచించారు. ఎంపీడీవో రమేష్, ఎంపీవో గుంటి సత్యనారాయణ, సర్పంచ్ బానోత్ పద్మ, ఏపీవో రఘుపతి, ఈసీ నాగరాజు, టీఏ ఆస్మా, పంచాయతీ కార్యదర్శి రఘు, గరిమెళ్లపాడు హార్టికల్చర్ సిబ్బంది పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

చండ్రుగొండ, మార్చి 3 - ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని, ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ రైతు సంఘం మండల కార్యదర్శి ఐలూరు రాంరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారంచండ్రుగొండ సీఐటీయూ కార్యాలయంలో ప్రజా సంఘాల సమన్వయ కమిటీ సమావేశం వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పెద్దిని వేణు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో



రాంరెడ్డి మాట్లాడుతూ... అసంఘటిత, వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని, పోడు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 10న ప్రజాసంఘాల మండల సదస్సు జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్, చింతల భూపాల్, బన్నె సత్యం, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

### -బీఆర్ఎస్, ఎన్డీ ఆధ్వర్యంలో వేర్వేరుగా నిరసన కార్యక్రమాలు

ములకలపల్లి, మార్చి 3 ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వంలో బీజేపీ పెంచిన వంటగ్యాస్ ధరలు తగ్గించాలని ములకలపల్లి ప్రధాన కూడలిలో బీఆర్ఎస్, మండలంలోని రాచన్నగూడెం, చాపరాలపల్లిలోని గుట్టగూడెంలో ఎన్డీ ఆధ్వర్యంలో వేర్వేరుగా శుక్రవారం నాయకులు నిరసన తెలిపారు. బీఆర్ఎస్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీల ఆధ్వర్యంలో వేర్వేరుగా జరిగిన నిరసన కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, పాల్వంచ సబ్ డివిజన్ కార్యదర్శి కుంజా కృష్ణలు మాట్లాడుతూ కేంద్రం వంటగ్యాస్ ధరలతో సామాన్యులు గ్యాస్‌పై వంట చేసుకునే పరిస్థితి



లేదని, మళ్లీ కట్టెల పొయ్యిమీద వంట చేసుకునే పరిస్థితిని కేంద్రం కల్పించిందని మండిపడ్డారు. గతంలో గ్యాస్ ధర రూ.500 ఉంటే ఇప్పుడు రూ.1200లకు చేరడంతో సామాన్యులకు పెనుభారంగా మారిందని, పెంచిన ధరలు తగ్గించకపోతే ప్రజలు సరైన సమయంలో తగిన బుద్ధిచెబుతారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శెనగపాటి మెహరామణి, సర్పంచ్‌లు కారం సుధీర్, కీసరి శ్రీనివాసరావు, సున్నం సుధాకర్, బైటి రాజేష్, వాడే నాగరాజు, గడ్డం భవానీ, మండల ప్రధాన కార్యదర్శి శెనగపాటి అంజి, నాయకులు శెనగపాటి సీతారాములు, బండి కొమరయ్య, పుష్పాల చందర్‌రావు, గడ్డం నతనియేలు, ముదిగొండ గోపి, కృష్ణారావు, వింజారపు ఉమేష్, సూరం పుల్లారావు, దానియేలు, బీఆర్ఎస్‌వీ అధ్యక్షుడు గుంట్రు కృష్ణ, పామర్తి గోపి, సిద్దెల వెంకటేష్, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, ఎస్‌కె.సోయెల్, సాయి, నరేష్, వెంకటేశ్వర్లు, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నుంచి నాయకులు మిడియం రాజు, మిడియం ప్రసాద్, సవాళ్ల ఆదినారాయణ, వంకా సురేష్, మిడియం చంటిబాబు, కోండ్రు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు రాని డబుల్‌బెడ్‌రూం ఇండ్లు

**- గ్రామసభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలి**

**- టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ కనుకుంట్ల కుమార్**

కొత్తగూడెం, మార్చి 3 - ప్రభాతవార్త: డబుల్‌బెడ్‌రూం లబ్దిదారులను అధికారులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో గ్రామసభలు ఏర్పాటు చేసి ఎంపిక చేయాలని టీడీపీ కొత్తగూడెం నియోజకవర్గ కన్వీనర్ కనుకుంట్ల కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం కనుకుంట్లతో పాటు టీడీపీ రైతు సంఘం అధ్యక్షుడు కాపా కృష్ణమోహన్, మాజీ కౌన్సిలర్ కనుకుంట్ల వెంకట రమణ, నాయకులు వేముల కొండస్వామి, ఆనంద్, కోటయ్య, కల్యాణం లక్ష్మీపతి, శివ, సురేష్‌లతో సమావేశమై ఆయన మాట్లాడారు. కొత్తగూడెం, రామవరం నుంచి 28 వేల మంది ఇళ్ల కోసం ధరఖాస్తు చేసుకుంటే సంబంధిత అధికారులు విచారణ చేసి 36 వారునడలకు వార్డుకు 20 ఇళ్ల చొప్పున 720 వచ్చాయని రాత్రికి రాత్రే భోగస్ లిస్టు తయారు చేసి అధికారులు వార్డుకు 20 ఇళ్ల ఎలా వస్తాయో చెప్పాలని కోరారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ స్పష్టమైన వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొందరు అధికార పార్టీ నాయకులు అధికారులని చెప్పుచేతల్లో పెట్టుకొని తమ నాయకులకు, కార్యకర్తలకు ఇళ్ల అప్పగించేందుకు అన్ని విధాలా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. వార్డుకు 20 మాత్రమే ఇళ్ల వస్తే మిగతా వారు ధరఖాస్తు చేసుకున్న వారిని ఎందుకు తిరస్కరించబడ్డాయో చెప్పాలన్నారు. తహసీల్దార్ కార్యాలయంలోని నోటీస్ బోర్డుపై స్పష్టం చేయాలని కోరారు. ఈ విషయంలో సంబంధిత రాష్ట్ర మంత్రివర్యులు సమగ్ర విచారణ జరిపించి అర్హులందరికీ న్యాయం చేయాలని కోరారు. తెలంగాణలో టీడీపీ అధికారంలోకి రావడానికి గాను రానున్న ఎన్నికల్లో 119 స్థానాల్లో పోటీ చేస్తుందని, కొత్తగూడెం నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తుందని వారు అన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే ధరఖాస్తు చేసుకున్న 28 వేల మందిలో అర్హులందరికీ ఇండ్లు వస్తాయన్నారు. పాత కొత్తగఊడెంలోని 40 ఎకరాల్లో ఇళ్ల నిర్మించబడుతున్నాయని, ఎవరికైనా సొంత స్థలం ఉంటే ఎనిమిద లక్షలు రూపాయలు ఇల్లు నిర్మించుకోవడానికి టీడీపీ సహకారం అందించగలదని అన్నారు.



కొత్తగూడెం, పాల్వంచలలో లబ్ధిదారుల ఎంపిక విషయంలో జరిగిన సమావేశంలో నెలకొన్న గందరగోళం, అరెస్టులను, అధికారుల వైఖరిని వారు ఖండించారు. కాగా ఉద్యమాల ద్వారా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నప్పటికీ, నేడు టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్ పార్టీగా అవతరించి ఉద్యమాలు మర్చిపోయి ఉద్యమకారులను మర్చిపోయి కేవలం పైరవీ కారుల పార్టీగా దిగజారడం దారుణమని అన్నారు. ప్రతీ వార్డుకు 20 ఇండ్లు ఎలా వస్తాయో సూటిగా ప్రశ్నించారు.

## అధిక ధరలతో సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్న మోడీ సర్కార్‌కు బుద్ధి చెప్పాలి

**- చంద్ర నరేంద్రకుమార్**

జూలూరుపాడు, మార్చి 3 - ప్రభాతవార్త:



సామాన్య ప్రజలపై మోయలేని భారం మోపుతూ దేశ సంపదను కార్పోరేట్ సంస్థలకు అప్పగించి ధరలు అమాంతం పెంచుకుంటూ పోతున్న కేంద్ర ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్ర నరేంద్రకుమార్ అన్నారు. శుక్రవారం సీపీఐ జూలూరుపాడు మండల సమితి ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై ఖాళీ సిలిండర్లతో రాస్తారోకో చేశారు. కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. దేశంలో మోడీ బాధ్యతలు చేపట్టిన రోజు నుంచి పేదోడి కష్టార్జితాన్ని తన మిత్రులైన అదాని, అంబానీ లాంటి కార్పోరేట్ సంస్థలకు మరింత ధనవంతులు చేయడమే లక్ష్యంగా దేశంలో పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. గుండెపిన్ని వెంకటేశ్వర్లు, నాగుల్ మీరా, సీపీఐ నాయకులు ఎల్లంకి మధు, సిరిపురపు వెంకటేశ్వర్లు, మధు, గార్లపాటి వీరభద్రం, చాంద్‌పాషా, పగడాల అఖిల్, కొండా వీరయ్య, తాతా నరసింహారావు, దర్శనాల లక్ష్మీనారాయణ, కొట్టే నరేష్‌లు పాల్గొన్నారు.

## డబుల్‌బెడ్‌రూం ఇళ్ల కేటాయింపుల్లో అవకతవకలు

**- అర్హులైన వారందరికీ ఇండ్లు కేటాయించాలి**

**- టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ**

పాల్వంచ, మార్చి 3 - ప్రభాతవార్త: పాల్వంచ పట్టణంలో డబుల్‌బెడ్‌రూం కేటాయింపుల్లో జరిగిన అవకతవకలను సరిచేసి అర్హులైన వారందరికీ డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద వారికి కాకుండా ప్రభుత్వ ఉద్యోగులు, అడ్వకేట్లకు సొంత ఇండ్లు ఉన్న వారికి కేటాయించడం దుర్మార్గమని, ఈ కేసీఆర్ ప్రభుత్వం ఆఖరికి పేదవాడి కనీస అవసరమైన నీడను కల్పించడంలో కూడా అవినీతికి పాల్పడుతుందని, కొంతమంది అధికార పార్టీలో ఉన్న చోట, మోటా నాయకులు డబుల్‌బెడ్‌రూంలు కేటాయించడానికి రూ. లక్ష నుంచి రూ.2 లక్షల వరకు వసూలు చేశారని, లాటరీ పద్ధతిలో కూడా తమ వారికే వచ్చేట్లు, వారికి ఎవరైతే డబ్బులు ఇచ్చారో వారి పేర్లు వచ్చేలా లారీ వేశారని, అలాగే ఒంటరి మహిళలకు, వితంతువులకు 25 శాతం ఈ డబుల్‌బెడ్‌రూంలు కేటాయించాలని, అసలు ఈ లాటరీ పద్ధతిని తీసివేసి ప్రతీ పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు వచ్చిన విధంగానే డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నూకల రంగారావు, చారీ, పైడిపల్లి మనోహర్‌రావు, బద్ది కిషోర్, షఫీ, చంద్రగిరి సత్యనారాయణ, కొండం వెంకన్న గౌడ్, బత్తుల వెంకటేశ్వరరావు, వానపాకుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# 25, 26 తేదీల్లో క్యాన్సర్ ఉచిత వైద్య క్యాంపు

కొత్తగూడెం టౌన్, మార్చి 3 - ప్రభాతవార్త: ఈ నెల 25, 26 తేదీల్లో జిల్లా కేంద్రమైన కొత్తగూడెం క్లబ్‌లో బసవతారక క్యాన్సర్ ఆస్పత్రి వైద్య బృందంచే ఉచిత క్యాన్సర్ క్యాంపు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్యాన్సర్ లక్షణలు ఉన్న వారు ఈ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలని, చేతన ఫౌండేషన్ కారనయదర్శి పసుమర్తి రంగారావు చెప్పారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తగూడెం, పాల్వంచ పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ క్యాంపులో పాల్గొనాలని కోరారు. కొంగర



రామచంద్రరావు, జీవీవీ ప్రసాద్, రొటేరియన్ వెంకటేశ్వర్లు, కొంగర రామచంద్రరావు, శ్రీనగర్‌కాలనీ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్‌చంద్, కన్నా, సతీష్‌లు పాల్గొన్నారు.




## వెంకటేశ్వర స్వామి కల్యాణంలో పాల్గొన్న టీబీజీకేఎస్ నాయకులు

కొత్తగూడెం, మార్చి 3 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియా వీకే 7 వెంకటేష్‌ఖని గుట్టపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, నాయకులు పాల్గొన్నారు. వీకే 7 మైన్ అనుసంధానంలో జరుగుతున్న కల్యాణానికి అధిక సంఖ్యలో ఉద్యోగులు, సూపరింటెండెంట్‌లు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని తిలకించారు. గోపు కుమార్, నిమ్మల రాజు, విప్లవ, మోహన్‌రెడ్డి, లింగాల జోసెఫ్, భీముడు, శనిగరపు శంకర్, చెరిపల్లి నాగరాజు, చిలక రాజయ్య, శేఖర్‌బాబు, రవీందర్, కుమార్, రాంసింగ్, రాజేంద్రప్రసాద్, కొమరయ్య, యాకయ్య, కొండల్, నరసింహా, రమేష్‌లు పాల్గొన్నారు.

## ముక్తేశ్వరరావుపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

**-ల్యాండ్ మాఫియా కేటీపీఎస్ ఏఈడీపై ఎట్రాసిటీ కేసునమోదు చేయాలి**

ములకలపల్లి, మార్చి 3 ప్రభాతవార్త :



మండల పరిధి లోని సీతారాంపు రం గ్రామం లో గురువారం ఆదివాసీ నాయకుడు ఊకే ముక్తేశ్వరరావుపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని, దీనివెనుక ఉన్న గిరిజనేతరులపై ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసునమోదు చేయాలని శుక్రవారం ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో సీతారాంపురం నుంచి ములకలపల్లి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆదివాసీ సంఘ నాయకులు సోయం సత్యనారాయణ, బాడిశ భిక్షం మాట్లాడుతూ ఏజెన్సీలో ఉన్న గిరిజనుల భూములు కొందరు ఆక్రమించుకుని దొంగచాటుగా హక్కుపత్రాలు తీసుకుంటున్నారని, అలాంటి వాటిపై న్యాయం కోరితే మాఫియా ముఠాలు ఆదివాసీ సంఘ నాయకులపై దాడులకు దిగడం హేయనీయమైన చర్యగా అభివర్ణించారు. సీతారాంపురం గ్రామంలో కేటీపీఎస్ ఉద్యోగి ఏడీఈ సమీర్ అహ్మద్ రూ.30కోట్ల విలువైన భూమిని ఆక్రమించి అనుభవిస్తున్నాడని, దీనిపై ఆదివాసీ సంఘం చట్టపరంగా పోరాడుతుందన్నారు. ఈ క్రమంలో భూమిపై ఉన్న పేదల గుడిసెలను తొలగించేందుకు దౌర్జన్యానికి దిగడం బాధాకరమన్నారు. కోర్టులో వాదనలు జరుగుతున్న భూమిపై రౌడీమూకలను ఎగదోసి రెచ్చగొట్టే చర్యలకు కొందరు పూనుకుంటున్నారని, ఇందులో భాగంగానే బుధవారం రాత్రి కొందరు వ్యక్తులు ల్యాండ్ మాఫియా చేతిలో కీలుబొమ్మలుగా మారి దౌర్జన్యానికి వచ్చారన్నారు. ఇది గమనించిన ఆదివాసీలు వారికి నచ్చచెప్పి పంపే క్రమంలో రౌడీ మూకలు దాడికి దిగారని ఈ విషయంపై గురువారం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చేందుకు వెళుతున్న ముక్తేశ్వరరావుపై దారికాచి హత్యాయత్నం చేశారన్నారు. ఇలాంటి చర్యలకు ఎవరూ భయపడరని హెచ్చరించారు. దాడులు తిరిగి పునరావృతం అయితే ఆదివాసీల చేతిలో తగిన బుద్ధిచెబుతామని హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్ శేషగిరిరావుకు వినతిపత్రం అందజేశారు. సోయం బాబూరావు, రజని, వెంకట్, శ్రీరాములు, సత్తి, కుంజా రవి, పద్దం ప్రభాకర్, కోండ్రు పద్మ, పాల్గొన్నారు.

# నిరుపేదల కలను చిద్రం చేశారు

**- డబుల్‌బెడ్‌రూం ఇళ్లను సైతం వదిలిపెట్టని అధికార పార్టీ నాయకులు**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



*కొత్తగూడెం, మార్చి 3 - ప్రభాతవార్త:*

పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కలగానే మిగిలిపోయాయని, అధికార పార్టీ నాయకులు ఈ పథకాన్ని సైతం వదిలి పెట్టడం లేదని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. డబుల్‌బెడ్‌రూం ఇండ్ల కేటాయింపులో జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ శుక్రవారం బాధితులతో కలిసి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. గూడు లేని అభాగ్యులు ఈసారి తమకు ఇంటి ఆసరా దొరుకుతుందని, ఎంతో ఆశగా ఎదురు చూశారని, కానీ కొందరు ప్రజా ప్రతినిధుల అవినీతి కారణంగా వారి ఆశలు అడియాసలుగా మారాయని పేర్కొన్నారు. తమ అధికారాన్ని అడ్డు పెట్టుకొని తమకు నచ్చిన వారికి, అధికార పార్టీ ప్రజా ప్రతినిధులకు, వాళ్ల బంధువులకు, వారి సామాజిక వర్గానికి, డబ్బు ముట్టజెప్పిన వారికి కేటాయించేలా అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చారని విమర్శించారు. దీంతో నిజమైన లబ్దిదారులకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. లాటరీ విధానం ద్వారా కేటాయింపులు జరిగితే ఒకరోజు ముందుగానే వార్డు కౌన్సిలర్లు ఇతర ప్రజా ప్రతినిధులకు జాబితా ఎలా వచ్చిందని నిలదీశారు. ఓ వార్డు ప్రజా ప్రతినిధి భర్త ఒక్కో ఇంటికి లక్ష రూపాయలు వసూలు చేసినట్లు విడుదలైన ఆడియో ఈ పథకం అమలులో జరిగిన అవినీతి భాగోతం తేటతెల్లం చేస్తుందని స్పష్టం చేశారు. నియోజక వర్గ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్న అధికార నాయకులకు చీమకుట్టినట్లు కూడా లేదని మండిపడానదరు. వెంటనే కేటాయింపులపై ఉనననత స్థాయి విచారణ జరిపించాలని అర్హత కలిగిన లబ్దిదారులకు పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే తమ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం జేసీ వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సంధ్య, గోపిశెట్టి ఆశాకుమారి, ఏడెల్లి మార్దమ్మ, సింగంశెట్టి వందన, ముదరకోల పద్మ, సయ్యద్, జైతునిషా, సంధ్య హారిక పాల్గొన్నారు.

# దద్దరిల్లిన తహసీల్దార్ కార్యాలయం

**- ఇండ్లు లేని పేదల పక్షాన సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా**

*కొత్తగూడెం మున్సిపాలిటీ, మార్చి 3 - ప్రభాతవార్త:*

అర్హులైన పేదలందరికీ గృహ వసతి కల్పించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో కొత్తగూడెం తహసీల్దార్ కార్యాలయం ప్రధాన ద్వారం ఎదుట బైఠాయించి రెండు గంటల పాటు ధర్నా నిర్వహించారు. పేదలకు ఇండ్లు కేటాయించాలని, డబుల్‌బెడ్‌రూం ఇండ్లకు అర్హత పొందిన వారికి ప్రభుత్వ స్థలాలు కేటాయించాలని, పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని పెదనద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సాబీర్‌పాషా మాట్లాడుతూ... ఇండ్లు లేని పేదలు డబుల్‌బెడ్‌రూం ఇండ్ల కోసం కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల్లో ఏడు వేల మందికి పైగా ధరఖాస్తు చేసుకుంటే సర్వే పేరుతో సగానికి పైగా ధరఖాస్తులను బుట్టదాఖలు చేశారని, అర్హుల పేరుతో జాబితాను సిద్దం చేసిన అధికారులు కేవలం డ్రా పద్ధతిలో 700 మందికే ఇండ్లు కేటాయించడం ఏంటని ప్రశ్నించారు. అర్హులైన వారందరికీ ఇండ్లు కేటాయించాలని కోరారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, గెద్దాడు నగేష్, రత్నకుమారి, నాగుల్‌మీరా, మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయకుమార్, సత్యనారాయణ, సాహిన్, భాగ్యలక్ష్మీ, విజయలక్ష్మీ, పున్నం సింగ్, రూపేష్, సర్వేశ్వరరావు, కొమారి కృష్ణ, బాలు లక్ష్మీ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# పేదలను లూటీ చేసి కార్పోరేట్ల ఖజానా నింపుతున్న మోడీ

**- సీపీఐ ఆధ్వర్యంలో నిరసన**

*కొత్తగూడెం టౌన్, మార్చి 3 - ప్రభాతవార్త:*

పేదలను లూటి చేసి కార్పోరేట్ల ఖజానా నింపుతున్న మోడీ అని, అధిక ధరలతో దోపిడికి పాల్పడుతున్న కేంద్రంపై తిరగబడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని, సిలిండర్ ధర రూ.400 పరిమితం చేయాలని, నిత్యావసర ధరలు, ఇంధన ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సింగరేణి హెడ్డాఫీస్ సెంటర్‌లో ఖాళీ సిలిండర్లతో నిరసన ధర్నా చేశారు. తొలుత తహసీల్దార్ కార్యాలయం నుంచి హెడ్డాఫీస్ వరకు రానయలీ చేశారు. ఏడేళ్ల మోడీ పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని, పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు సామాన్య, మధ్య తరగతి వర్గాలు సతమతమవుతున్నారని, నిత్యావసరంగా ఉన్న వంట గ్యాస్ ధరను మునుపెన్నడూ లేని విధంగా పెంచి భారం మోపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, గెద్దాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.




# స్టేట్ లెవెల్ కరాటే ఛాంపియన్స్‌కు పతకాలను అందజేసిన ఎమ్మెల్యే పొదెం

*భద్రాచలం ప్రభాతవార్త:*

భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు పొదెం వీరయ్య చేతుల మీదుగా వరంగల్‌లో నిర్వహించిన స్టేట్ లెవెల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలో భద్రాచలం మైనార్టీ గురుకులం విద్యార్థులు పాల్గొని వివిధ క్యాటగిరీలలో ఐదు బంగారు పథకాలు, రెండు కాంశ్య పథకం సాధించిన విద్యార్థులకు పథకాలను, సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మారుమూల గ్రామం నుంచి రాష్ట్రస్థాయిలో జరుగుతున్నటువంటి కరాటే పోటీల్లో పాల్గొని భద్రాచల ప్రాంతానికి పేరు తెచ్చిన విద్యార్థులను అభినందనలు తెలుపుతున్నానని, ఇలాగే చదువులో కూడా రాణించి రాష్ట్రంలోనే భద్రాచలంకి మంచి పేరు తెచ్చే విధంగా కృషి చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు మంచి ప్రోత్సాహాన్ని ఇస్తున్నటువంటి ప్రిన్సిపాల్, టీచర్స్‌కు నా అభినందనలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. విద్యార్థులకు కరాటేలో మంచి శిక్షణ అందించిన కరాటే మాస్టర్ ముత్తును ప్రత్యేకంగా ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బలుసు నాగ సతీష్, సరేళ్ల వెంకటేష్, దారా తరుణమిత్ర, రాసమల్ల రాము, తోకల ప్రసాద్, మైనార్టీ గురుకులం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధిహామీ పనులను పరిశీలించిన జెడ్పీసీఈవో

*చుంచుపల్లి, మార్చి 3 - ప్రభాతవార్త:*



మండలప్రత్యేక అధికారి, జెడ్పీ సీఈవో విద్యాలత పరిశీలించారు. చుంచుపల్లి తండా, నందాతండా, బాబూక్యాంప్ పంచాయ తీల్లో జరుగుతున్న ఉపాది హామీ పనులను పరిశీలించారు. అదే విధంగా క్రీడా ప్రాంగణాలను పర్యవేక్షించారు. ఎంపీడీవో రమేష్, ఎంపీవో సత్యనారాయణ, ఏపీవో రఘుపతి, ఈసీ నాగరాజు, ఆస్మా, సర్పంచ్‌లు ధనలక్ష్మీ, మాలోత్ లక్ష్మీ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలను ఉప సంహరించుకోవాలి

**- సీపీఐఎంఎల్ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం**

*కొత్తగూడెం టౌన్, మార్చి 3 - ప్రభాతవార్త:*




పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉప సంహరించుకోవాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధర రూ.50, కమర్షియల్ గ్యాస్ రూ.350 పెంచడం జరిగిందని, వెంటనే దీన్ని ఉపసంహరించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఎస్‌కే ఉమర్, కందగట్ల సురేందర్, కొక్కు సారంగపాణిలు మాట్లాడుతూ... అదానీకి లాస్ వస్తే మనకెందుకు గ్యాస్ రేట్ పెరిగిందని, సామాన్యులకు వేల కోట్ల భారాలు ఎందుకు వేస్తున్నారని అన్నారు. పేద మధ్య తరగతి కుటుంబాలకు తిండి తినే భాగ్యాన్ని మోడీ ప్రభుత్వం దూరం చేస్తుందని అన్నారు. ఎప్పుడు రాష్ట్రాల్లో ఎన్నికలు ముగిసిన తర్వాత గ్యాస్ రేట్లు పెంచడం మోడీ ప్రభుత్వానికి ఒక ఆనవాయితీగా మారిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో తోడెటి నాగేశ్వరరావు, ఎదులాపురం గోపాలరావు, బూరుగడ్డ వెంకటమ్మ, బానోత్ లింగయ్యలు పాల్గొన్నారు.

# ముమ్మరంగా హాత్ సే హాత్ అభియాన్ జోడో యాత్ర

*కొత్తగూడెం టౌన్, మార్చి 3 - ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో ముమ్మరంగా హాత్ సే హాత్ అభియాన్ జోడో యాత్ర నిర్వహిస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 16, 17 వార్డుల్లో విస్తృతంగా ప్రచారం, డబుల్‌బెడ్‌రూం అవకతవకలు విషయంపై ఎడవల్లి ముందు మహిళలు గోడు వెళ్లబోసుకున్నారు. అర్హులందరికీ డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇచ్చే వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాడుతామన్నారు. బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు పల్లపు వెంకటేశ్వర్లు ఏర్పాటు చేసిన ఈ యాత్రలో ఆయన పాల్గొని ఇంటింటికి తిరుగుతు ప్రజలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, ఆంతోటి పాల్, పల్లపు వెంకటేశ్వర్లు, కొప్పుల రమేష్, సుబ్బారెడినడ, రమణమూర్తి, ఫక్రుద్దీన్, భూక్యా శ్రీనివాస్, ఫైజుద్దీన్, పవన్, శ్రీనివాస్, సంతోష్, శరత్‌సాయి, సంతు, హేమంత్, పల్లపు కుమార్, లిక్కి, వాసు, సాయి పాల్గొన్నారు.



# మహ్మదీయ కళాశాలపై కక్ష సాధింపు సరికాదు

**ట్రాక్టర్ కొనుగోలుకు**

**రూ.6లక్షలు చెల్లించాము**

**50లక్షలు కావాలంటూ బారుగూడెం**

**సర్పంచ్ వేధింపులు**

**విలేకరుల సమావేశంలో మహ్మదీయ**

**కళాశాల ప్రిన్సిపాల్ ఆవేదన**

ఖమ్మం ప్రభాతవార్త :

ఖమ్మం రూరల్ మండలం బారుగూడెంలో మహ్మదీయ ఎడ్యూకేషనల్ సొసైటీచే నిర్మించిన కళాశాలకు సంబంధించిన ఆస్తి పన్నును 6లక్షల రూపాయలను బారుగూడెం గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ కొనుగోలు విషయమై చెల్లించడం జరిగిందని అయినా కూడా 50లక్షలు కావాలంటూ బారుగూడెం సర్పంచ్ పల్లెర్ల పాండయ్య వేధింపులకు గురిచేస్తున్నాడని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డి జీవన్ మణిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల



సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కళాశాల నిర్మాణ సమయంలో గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ కొనుగోలు కోసం 6లక్షలు చెలి ంచామని, మిగతా సొమ్ముమాఫీ చేస్తామని డిసెంబర్23,2019న గ్రామ పంచాయతీ తీర్మానం చేసి ఉన్నతాధికారులకు పంపిచండం జరిగిందన్నారు. దానికి సంబంధించి పత్రాలు మా వద్ద ఉన్నాయని తెలిపారు. పన్ను చెల్లింపు విషయం ఆనాటితోటే ముగిసిందని, కానీ తమకు 50 లక్షలు కావాలంటూ నిత్యం వేధింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. తమ కళాశాల ప్రహారీ గోడను కూల్చివేస్తామని కళాశాలకు వచ్చే విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని తమ సిబ్బందిపై దౌర్జన్యానికి పాల్పడ్డారని ఆరోపించారు. జిప్లస్ ఫోర్ భవన నిర్మాణానికి ఆనాడే పన్నులు చెల్లించడం జరిగింది. కానీ ఒకే ఒక్క భవనానికి జిప్లస్ టూ మిగతా భవనాలకు జి ప్లస్ వన్‌పరిధిలో మాత్రమే నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. జిప్లస్ ఫోర్ నిర్మాణం చేపట్టినప్పటికీ అక్రమ వసూళ్లకు పాల్పడేందుకు 50లక్షల రూపాయలు డిమాండ్ చేయడం ఎంతవరకు న్యాయమని ఆవేదన వెలిబుచ్చారు. దీనిని మనుసులోపెట్టుకుని తమ కళాశాల ప్రహారీ పక్కన ఉన్న హరితహారం మొక్కలు తొలగించారని,ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్‌లో తమపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని అన్నారు. ఇదే అంశంపై సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. సర్పంచ్ మరికొందరు వ్యక్తులు తమపై చేసే వేధింపులను అరికట్టాలని, విచారణ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.




## 51వ డివిజన్‌లో పన్నుల వసూళ్ళు

ఖమ్మం కార్పొరేషన్, మార్చి 3, ప్రభాతవార్త :



స్థానిక 51వ డివిజన్ పరిధిలో ఇంటి పన్నులు పెంపు పన్నుల వసూళ్ల కేంద్రంని అభయ ఆంజనేయ స్వామి గుడి బుర్హాన్‌పురం నందు స్థానిక కార్పొరేటర్ శీలం శెట్టి రమ, వీరభద్రంలు ప్రారంభించారు. ఈ అవకాశం ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని పన్నులు చెల్లిటొంచవల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ పెద్దలు, రెవిన్యూ ఆఫీసర్ జి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ వర్గాలకు కొమ్ము కాస్తున్న కేంద్ర ప్రభుత్వం

**-సీపీఐ(ఎం.ఎల్)ప్రజాపంద**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



సామాన్యమానవుడిపై మోయలేని అధిక భారాన్ని మోపి కార్పొరేట్ వర్గాలకు కేంద్ర ప్రభుత్వం కొమ్ము కాస్తుందని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంద డివిజన్ నాయకుడు సాయన్న విమర్శించారు. వంట గ్యాస్‌పై రూ.50లు కేంద్ర ప్రభుత్వం పెంచడాన్ని నిరసిస్తూ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు దుమ్ముగూడెం మండలంలోని అడవి రామవరం గ్రామ కూడలిలో సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మోడీ ప్రభుత్వం గతంలో వంట గ్యాస్ ధరలను పెంచింది కాక మరలా రూ.50 అదనంగా రేట్లు పెంచి సామాన్య మానవుడిపై అధిక భారాన్ని మోపిందని ఆయన దుయ్యబట్టారు. రానున్న ఎన్నికల్లో ప్రజా ఆగ్రహానికి మోడీ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సున్నం వీరభద్రం, మీడియం శంకర్, సున్నం సునీత, బాబురావు, సూరిబాబు, పుల్లమ్మ, వీరమ్మ, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా నివాసాల మధ్యలో సెల్ టవర్ నిర్మాణాన్ని ఆపాలి

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

స్థానిక డిగ్రీ కళాశాల పక్కన గల గర్భిణీ నిర్ధారణ సెంటర్, అంగన్వాడీ సెంటర్, జనావాసాల మధ్యలో సెల్ టవర్ నిర్మాణని వెంటనే ఆపాలని స్థానిక సుభాష్ నగర్ ప్రజలు భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్యకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సుభాష్ నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ.. జనావాసాల మధ్యలో సెల్ టవర్‌ను నిర్మిస్తే దాని నుంచి వచ్చే రేడియేషన్ ద్వారా చంటి పిల్లలకు గర్భినీ స్త్రీలకు విపత్కర పరిస్థితులు ఎదురవుతాయని, అసలే కరోనా, గోదావరి వరదల వల్ల సుభాష్‌నగర్ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని కాబట్టి ఎమ్మెల్యే మా బాధను అర్ధం చేసుకుని సెల్ టవర్ నిర్మాణ పనులు ఆపి మాకు న్యాయం చేయాలని వారు కోరారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ల నరేష్, టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, మాజీ గ్రంధాలయ చైర్మన్ భోగల శ్రీనివాసరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయులు బలుసు నాగసతీష్, సరెళ్ళ వెంకటేష్, దారా తరుణమిత్ర, రాసమల్ల రాము, సుభాష్ నగర్ కాలనీ వాసులు బొంత రమణ, పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలి

**-న్యూడెమోక్రసీ నేత గౌని**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు తెలియజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. 400 ఉన్న గ్యాస్‌ను 1200కు పెంచి ప్రజలపై మోపుతున్నారని ఆయన అన్నారు. వంటకు అడవిలోకి వెళ్లి కట్టెలు తెచ్చుకున్న ఒకపక్క కేసులు పెడుతున్నారని, గ్యాస్ వాడాలంటున్నారని, గ్యాస్ ధరలు రోజురోజుకు పెరగడంతో ప్రజలకు భారంగా మారిపోతుందని ఆయన అన్నారు. గ్యాస్ ధరలు పెరగడంతో అనివార్యంగా నిత్యవసర సరుకులు ధరలు కూడా పెరుగుతాయని, దీంత ప్రజలకు మూడు పూటల తినే అవకాశం కూడా ఉండదని వారు అన్నారు. ఈ దేశంలో నెలకు కోటి 50 లక్షల మంది గ్యాస్ బుక్ చేసుకుంటున్నారని అదనంగా రూ.50 కోట్లు ప్రజలపై భారం మోపబడుతుందని వారన్నారు. కావున కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండపైన సత్యనారాయణ, కోక్కు సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా చక్రవర్తి

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ శక్తి కేంద్రాల ఇన్చార్జి సమావేశం శుక్రవారం స్థానిక రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి నివాసము నందు నిర్వహించారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శిగా శానం శ్రీనివాస చక్రవర్తిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మునిశెట్టి రామ్మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి చెలుబోయిన వెంకన్న, ఓబీసీ మోర్చా



జిల్లా కార్యదర్శి పీసీ కేశవ్, ఓబీసీ మోర్చా మండల ఽధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు సూరత్ సుదర్శన్, ముత్యాల శ్రీనివాస్, అల్లాడి వెంకటసుబ్బయ్య, గడ్డం శ్రీహరి, ఎస్ఎల్ఎన్ శర్మ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బోడ సత్యనారాయణ, దళిత మోరాన మండల అధ్యక్షులు వి.క్రాంతిబాబు, గిరిజన మోర్చా పట్టణ అధ్యక్షులు పేరం ఉపేందర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు జి.జయరాజు, పోలింగ్ బూత్ అధ్యక్షులు, సింహాద్రి, వీరభద్రం, షేర్ శ్రీనివాస్, మండల కార్యదర్శి కాసాని శ్రీనివాస్, రాము తదితరులు పాల్గొన్నారు.

## గూడు చెదిరిన కుటుంబాలకు కొండంత అండగా శ్రీ నృసింహ సేవా వాహిని

చర్ల ప్రభాతవార్త:

మండల పరిధిలోని దానవాయి పేట గ్రామంలో కృష్ణ, రామకృష్ణ అనే రెక్కాడితే డొక్కాడని నిరుపేత గిరిజన ఇద్దలకు చెందిన రెండు పురిల్లులు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి. కట్టుబట్టలు తప్ప సర్వం కోల్పోయారనే విషయాన్ని తెలుసుకున్న భద్రాచలం శ్రీ నృసింహ సేవా వాహిని సంస్థ వ్యవస్థాపకులు కృష్ణ చైతన్య స్వామి ఆధ్వర్యంలో బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం ఇల్లు గడవడానికి చేయూతను ఇస్తున్నామని, మున్ముందు ఇంటి నిర్మాణం కొరకు గాని లేదా అత్యవసరం ఉన్నా మా నృసింహ సేవా వాహిన సంస్థ మీకు అండగా ఉంటూ మా వంతు



సహకారం అందిస్తామని అన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఎక్కడ ఆపద వచ్చినా ఆ ఇంట్లో పెద్ద కొడుకులా ముందుండి ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్న నృసింహ సేవా వాహిని సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సలహాదారు శ్రీధర్ స్వామి, సంస్థ సభ్యులు సతీష్, ఫణి, చర్ల మండలం నృసింహ సేవా వాహిని ఇంచార్జ్ కూరపాటి లీలాంజనేయ వర్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## లారీలకు బొగ్గులోడింగ్ పెంచాలి

**- మణుగూరు ఏరియా జీఎంతో**

**ప్రభుత్వవిప్ రేగా ప్రత్యేక సమావేశం**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి3 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో లారీలకు బొగ్గు లోడింగ్ పెంచాలని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా ఇల్లందు గెస్ట్‌హౌజ్ నందు ఏరియా జీఎం దుర్గం రామచందర్‌తో లారీ ఓనర్లకు బొగ్గులోడింగ్ సమస్యపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ యాజమాన్యం ఈ ప్రాంత లారీ ఓనర్స్ భవిష్యత్తు గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. లారీలకు బొగ్గులోడింగ్ మరింతగా పెంచాలన్నారు. ఈ సమావేశంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, అబ్దుల్ రవూఫ్, డి.వీరభద్రయ్య, లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రవి, రాఘవరెడ్డి, యేసుబాబు, సురేందర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, కనకయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ

*పినపాక ప్రభాతవార్త:*



మండల పరిధిలోని అమరారం గ్రామ పంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ గుమ్మడి గాంధీ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల ఆర్యోంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరికీ ఉచితంగా నేత్ర పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కళ్లజోలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రజా ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మండల ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో అమరారం సర్పంచ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు మొగిలిపెల్లి నరసింహారావు, ఎంపీటీసీ కాయం శేఖర్, జానంపేట ప్రాథమిక వైద్యశాల వైద్యులు శృతి, భార్గవి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడవేసిన గొంగడి అక్కడే

**- పల్లెల్లో అభివృద్ధి శూన్యం**

**- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**

**బి.అయోధ్యాచారి**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి3 :*

ప్రతి పల్లె, పట్టణంలో అభివృద్ధి శూన్యమని, ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు వెంటనే అమలుచేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మునిసిపాలిటీలోని అన్నారం గ్రామంలో సీపీఐ ప్రజాపోరుయాత్రను ప్రారంభించి మాట్లాడారు. ప్రజాసమస్యలు తెలుసుకునేందుకే సీపీఐ ప్రజాపోరుయాత్ర నిర్వహిస్తుందన్నారు. ప్రతి పల్లె, పట్టణంలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, ఎన్నికల ముందు రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏఒక్కటీ అమలు జరగడం లేదన్నారు. దళితబంధు పథకం అర్హులైన వారికి వెంటనే ఇవ్వాలని, నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూములు అందజేయాలన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకే ప్రజాపోరు యాత్ర పేరుతో గడపగడపకు వెళ్లడం జరుగుతుందన్నారు. దీనికి అందరూ అండగా నిలవాలన్నారు. కేంద్రప్రభుత్వం నిత్యావసరాల ధరలు పెంచుతూ సమాన్యుడిపై అధికభారం మోపుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాసమస్యలను పట్టించుకోవడంలేదని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు కూడా అమలుకు నోచుకోలేదన్నారు. సీపీఐ హయాంలో చేసిన అభివృద్ధి తప్ప ఇప్పటివరకు ఇక్కడ గెలిచిన ప్రజాప్రతినిధులు చేసింది ఏమీలేదని, మాయమాటలతో గారడీ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, ఆర్.లక్ష్మీనారాయణ, జంగం మోహన్‌రావు, సోందె కుటుంబరావు, అక్కి నర్సింహారావు, ఎస్కె.సర్వర్, తోట రమేష్, కామిశెట్టి రామారావు, పాయం లక్ష్మయ్య, బాడిశ సతీష్, యడారి రమేష్, దశరథం, రాజబాబు, భిక్షం, మంగి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.




## మణుగూరు ఓసీలో నూతన భవనం, రెస్ట్ షెల్టర్ ప్రారంభం

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి3 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని మణుగూరుఓసీ నందు కోల్‌హ్యాండ్లింగ్ ప్లాంట్ నూతన భవన సముదాయాన్ని, రెస్ట్‌షెల్టర్‌ను ఏరియా జీఎం దుర్గం రామచందర్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సింగరేణి ఉద్యోగులు సంక్షేమమే కంపెనీ ధ్యేయమని, అనేక సంక్షేమ కార్యక్రమాలను యాజమాన్యం ప్రవేశపెట్టి అమలుచేస్తుందన్నారు. నూతన భవనాన్ని, రెస్ట్‌షెల్టర్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం నూతన భవనసముదాయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. మణుగూరుఓసీ డంప్‌యార్డ్‌లపై విస్తృతంగా నాటిన మొక్కలను పరిశీలించి ఇదేస్ఫూర్తితో మరిన్ని మొక్కలు నాటాలని సూచించారు. ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు ఆఫీసర్ బి.శ్రీనివాసచారి, మేనేజర్ బి.రాజేశ్వరరావు, ప్రాజెక్టు ఇంజనీరు రవీందర్, కిషన్‌రామ్, ఫల్గుణచారి, సురేష్, పవన్, వెంకటేశ్వరరావు, టీబీజీకేఎస్ నాయకులు ఇంతియాజ్‌పాష, విద్యాసాగర్, ఖాదర్‌బాబు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్, ఎస్పీలను కలిసిన ప్రభుత్వ విప్

*కొత్తగూడెం, మార్చి 3 - ప్రభాతవార్త:*



జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, జిల్లా ఎస్పీ వినీత్‌లను ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ప్రత్యేకంగా భేటి అయ్యారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో, ఎస్పీ కార్యాలయాల్లో వారిని కలిసి జిల్లాలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై, ఇతర మౌలిక వసతుల కార్యక్రమాలు, శాంతి భద్రతలపై సుదీర్ఘంగా చర్చించారు.



## గ్యాస్ ధరలు పెంచిన కేంద్రంపై నిరసన వ్యక్తం చేసిన బీఆర్ఎస్ శ్రేణులు

*పినపాక ప్రభాతవార్త:*

గ్యాస్ ధరలను పెంచిన కేంద్రంపై నిరసన వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి కేటిఆర్ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాపతనంగా శుక్రవారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఏడూళ్ల బయ్యారం ఎక్స్ రోడ్ కూడలిలలో రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాల మేరకు ఎంపీపీ గుమ్మడి గాంధీ, బీఆర్ఎసన పార్టీ మండల అధ్యక్షుడు పగడాల సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం బిఆరెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో ఉన్న పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలతో ఆడుకుంటూ గ్యాస్ సిలిండర్ ధరలు పెంచుతూ ఆర్థిక భారం మోపుతుందని అన్నారు. దేశంలో ఉన్న బడా బాబుల జేబులునింపడానికి పేద ప్రజల సంక్షేమం గాలికి వదిలేసి దేశాన్ని అప్పులుపాలు చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం వారి అభివృద్ధికోసం ఎంతో కృషి చేస్తుందని, అభివృద్ధి, సంక్షేమం విషయంలో మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని అనానరు. బిజెపి కేంద్రంలో 2014 అధికారంలోకి వచ్చినప్పుడ గ్యాస్ ధర రూ.400 ఉండగా ప్రస్తుతం రూ.1200లకు చేరిందని ఇదే మోడీ ప్రభుత్వం సాధించిన అభివృద్దని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మొగిలిపల్లి నరసింహారావు, కోరం రజిని, శివశంకర్, నాగభూషణం, కొమరం రాధాబాయి, గుమ్మడి అనంత, వెంకన్న, ఎంపీటీసీలు చింతిపంటి సత్యం, కాయం శేఖర్‌హరీష్, ప్రజాప్రతినిధులు ఆత్మకమిటీ చైర్మన్ పొనుగోటి భద్రయ్య, పిఎసిఎస్ అధ్యక్ష ఉపాధ్యక్షులు రవిశేఖర్‌వర్మ, బత్తుల వెంకటరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దొడ్డ శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కొలేటి భవాని, శంకర్, మాజీ వైస్ ఎంపీపీ దాట్ల వాసుబాబు, బుల్లిబాబు, రాయల సత్యనారాయణ, పార్టీ నాయకులు, కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.



# గ్యాస్ సిలిండర్ల ధర పెంపుపై భగ్గుమన్న బీఆర్ఎస్

- రోడ్డుపైనే కట్టెల పొయ్యితో వంటా వార్పు- కట్టెల పొయ్యిపై టీ తయారీ చేసిన ఎమ్మెల్యే హరిప్రియ



ఇల్లెందు, ప్రభాతవార్త :
గ్యాస్ సిలిండర్ల ధర పంపుపై బీఆర్సెస్ పార్టీ భగ్గుమంది. ఇల్లెందులోఎమ్మెల్యే బానోత్ హరిప్రియ శుక్రవారం ఇల్లెందులోని పాత బస్టాండ్ సెంటర్లో కట్టెలపొయ్యిపై వంటా వార్పు నిర్వహించి నిరసన తెలిపారు. మోదీ డౌన్‌డౌన్ అంటూ నినాదాలుచేస్తూ ప్రధాని దిష్టిబొమ్మను



దహనం చేశారు. నడిరోడ్డుపై కట్టెల పొయ్యిపై టీ తయారీచేసి వాహనదారులకు టీ తయారీ చేసి ఎమ్మెల్యే హరిప్రియ స్వయంగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరిప్రియ మాట్లాడుతూ దేశంలోని మహిళలకు మోదీ ఇచ్చేగౌరవం ఇదేనా అని ప్రశించారు. గ్యాస్ సిలిండర్ ధర ఎనిమిదేళ్ల కాలంలో రూ.1150 కి చేరిందని సామాన్యుడి నడ్డి విరుస్తూ కార్పోరేట్ శక్తులకుమోదీ ప్రభుత్వం కృషి చేస్తుందని విమర్శించారు. పెరిగిన ధరలతో సామాన్యుడి బతుకు భారంగా మారిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అడ్డగోలుగా ధరలు పెంచుతూపేదలపై మోయలేని భారం మోపుతుందన్నారు. ఎప్పుడు తన మిత్రుడు దానికి దోచిపెట్టడానికేమోదీకి సరిపోతుందని విమర్శించారు. గత ఎనిమిదేళ్ల కాలంలో మోదీ అనేక ప్రజా వ్యతిరేకచర్యలకు తెరలేపుతూ రైతు వ్యతిరేక చట్టాలను అమలు చేయడం, పలు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేటీకరణచేయడం కార్మిక వ్యతిరేక చట్టాలను తెరమీద తీసుకురావడం, డీజీల్, పెట్రోల్‌ధరలు పెంచడం పరిపాటైందని అన్నారు. రేషన్ దుకాణాలలో మోదీ బొమ్మ ముద్రించాలనిఎలా అడిగారో, గ్యాస్ సిలిండర్లపై కూడా మోదీ బొమ్మ వేయాలని వాదించారు.

అనంతరం బీఆర్ఎస్ శ్రేణులు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, ఇల్లెందు వ్యవసాయమార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ సయ్యద్‌జానీపాషా, నాయకులు





పులిగండ్ల మాధవరావు, కొక్కు నాగేశ్వరరావు, కటకం పద్మావతి, తోట లలితశారద, శ్యామల మాదవి, చేరుపల్లి శ్రీనివాస్, సిలివేరు అనిత, సంద బింధు, చీమల సుజాత, గిన్నారపు రజిత, పాబోలు స్వాతి, కొండపల్లి సరిత, వాంకుడోత్ తార, పరుచూరి వెంకటేశ్వరరావు, పెండ్యాల హరికృష్ణ, గుండా శ్రీకాంత్, మేకల శ్యామ్, నబి, ఈసం నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పాఠాలు చెప్పాలా...? కోతలుకు కాపలా కాయాలా...?

విద్యార్థులపై కోతులు దాడి చేస్తున్నాయి...-గుంపులు గుంపులుగా భోజన సమయంలో బీభత్సం సృష్టిస్తున్నాయి...

## పట్టించుకోని అధికార యంత్రాంగం

చింతకాని, మార్చి 3, ప్రభాతవార్త :
విద్యార్థులకు పాఠాలు చెప్పాలో...? కోతులకు కాపలా కాయాలో...? అందు చిక్కటం లేదని ఉపాధ్యాయులు వాపోతున్న సంఘటన మండల పరిధిలోని కొదుమూరు జిల్లా ఉన్నత పాఠశాలలో చోటు చేసుకుంటున్నాయి. కొదుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆ గ్రామం చుట్టూ పరిసర ప్రాంతాలైన బసవాపురం, వందనం, రాఘవాపురం, అల్లిపురం, కొదుమూరు గ్రామాలకు చెందిన విద్యార్థులుఈ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్నారు. ఇది భాగానే ఉన్నా ఇక్కడ మాత్రం కోతులు బెడద ఎక్కువైపోయింది. కోతులు విద్యార్థులపై దాడి చేస్తున్న సందర్భాలు కోకొల్లలుగా ఉన్నాయి. ఇక్కడ విద్యార్థులు మధ్యాహ్నం భోజన సమయంలో భోజనం చేస్తుండగానే విద్యార్థులపై దాడి చేసి భోజన ప్లేట్లను ఎత్తుకొని పోయిన పరిస్థితులు ఉన్నాయి.



ఈ పరిస్థితుల్లో కోతుల నుంచి విద్యార్థులను రక్షించేందుకు ఉపాధ్యాయులు ప్రహరీలా విద్యార్థుల చుట్టూ కాపలా ఉంటున్నారంటే పరిస్థితి అంత భయంకరంగా ఉందో...? చూస్తే అర్ధమౌతుంది. అంతే కాకుండా మధ్యాహ్న బ్రేక్ సమయంలో సాయంకాలం ఆటలు ఆడుకునేటప్పుడు కూడా గుంపులు గుంపులుగా, కోతులు బీభత్సం సృష్టిస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 10 పరీక్షల సమీపిస్తున్న తరుణంలో విద్యార్థుల పాఠశాల ప్రాంగణంలో కూర్చొని చదువుకునే సమయంలో కూడా కోతులు ఇబ్బందులకు గురి చేస్తున్నాయని వారు తెలిపారు. ఇట్టి విషయంపై అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా గాని పట్టించుకోవటం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి కోతులు బెడద లేకుండా చేయాలని ఉపాధ్యాయులు గ్రామస్తులు ముక్త కంఠంతో కోరుతున్నారు.

**- కోతులు వలన ఇబ్బందులకు గురౌతున్నారు.... ప్రధానోపాధ్యాయులు పోటు శ్రీనివాసరావు**

కోతులు వలన విద్యార్థులు తీవ్రస్థాయిలో ఇబ్బందులకు గురౌతున్నారని ప్రధానోపాధ్యాయులు పోటు శ్రీనివాసరావు తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి కోతులు సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.

**- అదికారులు పట్టించుకోవడం లేదు.... సర్పంచ్ నక్కనబోయిన సుజాత**

విద్యార్థులపై కోతులు దాడి చేస్తున్నాయని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవటం లేదని సర్పంచ్ నక్కనబోయిన సుజాత ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కోతుల నుంచి విద్యార్థులను కాపాడాలని ఆమె కోరారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

ఆళ్లపల్లి ప్రభాతవార్త :
కంటి వెలుగు కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం చాలా అద్భుత కార్యక్రమం అని చీకటిని వెలుగులోకి తీసుకురావడానికి ఈ కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిందని ఎంపీపీ మంజు భార్గవి, మండల అధ్యక్షుడు పాయం నరసింహారావు సర్పంచ్ అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం కంటి చూపు కోల్పోయిన వారికి లేదా కంటిచూపు మందగించిన వారికి ఇది ఒక మంచి కార్యక్రమం అని, కంటి వెలుగు కార్యక్రమం ప్రతి కుటుంబానికి ఉపయోగపడుతుందని అన్నారు. ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రేవంత్ ఆధ్వర్యంల కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇప్పటికే గ్రామ పంచాయతీలలో ఏర్పాటుచేసి ప్రజలకు ఈ కంటి వెలుగు కార్యక్రమంలో కళ్ళజోళ్లు ఇవ్వడం జరిగిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## మరణించిన పోలీసుల కుటుంబాలకు చెక్కులు అందజేత

కొత్తగూడెం క్రైం, మార్చి 3 - ప్రభాతవార్త:
ఇల్లెందు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ వీరభద్రం కుటుంబానికి రూ.26 లక్షలు నగదు చెక్కును, అదే విధంగా పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేస్తూ అనారోగ్యంతో మరణించిన శ్యాంసన్ కుటుంబానికి చేయూత ఫండ్ రూ.లక్ష చెక్కును, మణుగూరు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ మరణించిన హెడ్ కానిస్టేబుల్ రవీందర్‌కు కార్పస్ ఫండ్ కింద రూ.60 వేలు నగదును చెక్కుల రూపంలో ఎస్పీ వినీత్ అందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయ సూపరింటెండెంట్ సత్యవతి, జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తగూడెం తహసీల్దార్ రామకృష్ణ బదిలీ

కొత్తగూడెం టౌన్, మార్చి 3 - ప్రభాతవార్త:
కొత్తగూడెం తహసీల్దార్‌గా పనిచేస్తున్న పీవీ రామకృష్ణను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. కలెక్టరేట్‌లో నాయబ్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న జీఎన్‌కే శర్మను కొత్తగూడెం తహసీల్దార్‌గా నియమించారు. అదే విధంగా రామకృష్ణను కలెక్టరేట్‌లో రిపోర్టు చేయాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# ఇల్లెందు వార్త

## దేశ సంపదనంతా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నారు




కామేపల్లి, మార్చి 3 ప్రభాతవార్త :
కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గ్యాస్ సిలిండర్‌పై అదనంగా పెంచిన ధరలకు నిరసనగా కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను శుక్రవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం డీవిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.... దేశ సంపాదనంతా కార్పొరేట్ కంపెనీలకు పెట్టుబడిదారులకు దారాదత్తం చేస్తున్నారన్నారు. పెంచిన అదనపు ధరను తక్షణమే తగ్గించాలని, వినియోగదారులపై పడిన అదనపు భారాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## నేడు మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం

కామేపల్లి, మార్చి 3 ప్రభాతవార్త:
కామేపల్లి మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంను శనివారం ఉదయం 10:30గంటలకు మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ బానోత్ సునీత రాందాస్‌నాయక్, ఎంపిడివో షేక్ సిలార్ సాహెబ్ శుక్రవారం తెలిపారు. సమావేశంలో అన్ని ప్రభుత్వ శాఖల పనితీరును సమీక్షించడం జరుగుతుందన్నారు. అదే విధంగా ప్రగతి నివేదికలను కూడా పరిశీలించడం జరుగుతుందన్నారు. ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ సమావేశంలో పాల్గొని అధికారులు, ప్రజాప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. మండల పరిధిలోని జడ్పీటీసీ, కో ఆప్షన్ మెంబర్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు సకాలంలో పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. మండల స్థాయి అధికారులు సమగ్ర సమాచారంతో పాటు, ప్రగతి నివేదికలతో విధిగా హాజరు కావాలన్నారు. హాజరు కాని వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



## ఆర్కెపురంలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం



కామేపల్లి, మార్చి 3 ప్రభాతవార్త:
కామేపల్లి మండలం రామకృష్ణాపురంలో కంటి వెలుగు శిబిరంను శుక్రవారం ప్రారంభించారు. శిబిరంలో పాల్గొన్న సుమారు 110మందికి కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి కంటి అద్దాలు, చుక్కల మందును పంపిణీ చేశారు. ఈ శిబిరంలో పల్లె దవాఖానా డాక్టర్ ఎండి హుస్మాన్, నేత్రవైద్య సహాయక నిపుణులు మహేందర్ బాబు, పార్మాశిష్టు కొత్తపల్లి కృష్ణారావు, ఎఎన్ఎంలు తాటి తులసి, గీత, ఆశా కార్యకర్తలు నీల, కమల, విజయ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం ప్రభుత్వ తీరును నిరశిస్తూ బిఆర్ఎస్ నాయకుల ధర్నా





## ప్రధాన సెంటర్‌లో వంటావార్పు

*అశ్వారావుపేట రూరల్, (ప్రభాతవార్త):*
కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలెండర్ ధరలను నిరశిస్తూ నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో వంటావార్పు కార్యక్రమం నిర్వహించి కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహిళా దినోత్సవం సందర్భంగా దేశ మహిళలకు సిలెండర్ ధరలు పెంచి కానుకగా ఇచ్చారని ఎద్దేవా చేశారు. మోడీ ప్రభుత్వం రాకముందు రూ.400లు ఉన్న సిలెండర్ ధర నేడు రూ.1100లకు పైగా చేరుకుందని అన్నారు. పెరుగుతున్న గ్యాస్ సిలెండర్ ధరలతో ప్రజలకు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల ఎన్నికలు ముగియగానే ప్రతీసారి గ్యాస్ సిలెండర్ ధరలు పెంచడం కేంద్రానికి పరిపాటిగా మారిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా అడ్డగోలుగా సిలెండర్ ధరలు పెంచకుండా పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బండి పుల్లారావు, ముబారక్ బాబు, మోహన్‌రెడ్డి, శీమకుర్తి వెంకటేశ్వరావు, నారం రాధ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో కాంగ్రెస్‌ప్రభుత్వంతోనే సామాన్యుడికి బాసట

### -గ్యాస్‌బండ ధర పెంపు సామాన్యుడిపై గుదిబండ-వంటావార్పుతో నిరసనతో 'మల్లునందిని విక్రమార్క'

*మధిర,మార్చి3(ప్రభాతవార్త*
దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వాలు పాలన సాగించిన హాయాంలో పేదలు,మధ్యతరగతితో పాటు అన్నివర్గాలకు సంక్షేమం అమలైందని జిల్లా కాంగ్రెస్ నాయకురాలు, సిఎల్‌పినేత మల్లుభట్టివిక్రమార్క సతీమణి మల్లునందిని పేర్కొన్నారు. శుక్రవారం మండల,పట్టణ కాంగ్రెస్‌కమిటీల ఆధ్వర్యంలో పెంచిన గ్యాస్‌సిలిండర్ ధరలను నిరసిస్తూ చేపట్టిన నిరసన ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. పట్టణంలో భారీ ఎత్తున నాయకులు,కార్యకర్తలు కేంద్రప్రభుత్వ పాలనను నిరసిస్తూ నినాదాలు చేస్తూ సాగిన ర్యాలీ తెలంగాణ తల్లివిగ్రహం వరకు చేరింది. అక్కడ కట్టెలపొయ్యిపై మహిళా నాయకులతో కలిసి స్వయంగా వంటను చేసిన నందినివిక్రమార్క అనంతరం మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, దేశ అభివృద్ధి కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. 2014వరకు యుపిఎ ప్రభుత్వ పాలనలో ప్రతి



ఇంటికి గ్యాస్‌కనెక్షన్‌ను ఇచ్చితాము సబ్సిడీతో కేవలం రూ.418కి సిలిండర్‌ను ప్రజలకు అందించామన్నారు. సామాన్యుడికి భారం కాకుండా దేశ ఆర్థికవ్యవస్థను నిర్వహించి ప్రపంచదేశాల సరసన భారత్‌కు స్థానం కల్పించే విధంగా సంస్కరణలను చేపట్టడం ద్వారా దేశానికి వెన్నుముకగా కాంగ్రెస్ పార్టీ పాలన సాగిందన్నారు. కేవలం కార్పోరేట్‌శక్తులకు ప్రయోజనం కల్పించే విధంగా కేంద్రంలోని మోడి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు రానున్న కాలంలో ప్రభుత్వరంగం అనేదే లేకుండా పోయి ప్రయివేటీకరణతో దేశప్రజలు బానిసలుగా మారే పరిస్థితులు నెలకొననున్నాయని ఆవేదన వ్యక్తంచేసారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని, సామాన్యునికి సబ్సిడీపై సిలిండర్‌లను అందించాలని, పెట్రోల్,డిజిల్ ధరలను నియంత్రించాలని ఆమె కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేసారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఛలో ఢిల్లీ ని జయప్రదం చేయాలి



*చింతకాని, మార్చి 3, (ప్రభాతవార్త):*
రైతులు కార్మిక రంగం పై వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై సంయుక్తంగా పోరాడేందుకు ఏప్రిల్ 5న తలపెట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కొదుమూరు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆల్ ఇండియా కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.... ప్రపంచీకరణ విధానాల అమలుతో రైతులకు కనీస మద్దతు ధరల దొరకడం లేదని, ఉపాధి హామీ, ఆహార భద్రత, కనీస వేతనాలు లేకుండా పోతున్నాయని వివరించారు. మోడీ చెప్పె అచ్చేదిన్ రైతులకు, వ్యవసాయ కార్మికులకు కాదన్నారు. ప్రధాని మోడీ రైతుల పోరాటాన్ని పంజాబ్‌లో ఒక ప్రాంతానికి చెందినదని తక్కువ చేసి మాట్లాడారని కానీ దేశవ్యాప్తంగావిస్తరించి మోడీ నోరు మూయించిందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా జరిగిన ఈ ఉద్యమంలో వ్యవసాయ కార్మికులు కూడా కలిసి రావడం వల్లే ఉద్యమం తీవ్రమై కేంద్రం దిగిరావాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాదినేని రమేష్ మాట్లాడుతూ... మతోన్మాదులు, కార్పొరేటర్లకు వ్యతిరేకంగా ఉద్యమానికి ఇది సరైన సమయమని వివరించారు. తీవ్ర స్థాయిలో కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా నాయకులు మడిపల్లి గోపాలరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వత్సవాయి జానకిరాములు, సహకార సంఘం డైరెక్టర్ మాదిన్ని రవి, రాచబంటి రాము తదితరులు పాల్గొన్నారు.

## దుర్గారావ్ మృతి పార్టీకి తీరని లోటు

*చింతకాని, మార్చి 3, (ప్రభాతవార్త):*
అనగాని దుర్గారావు మృతి సీపీఎం పార్టీకి తీరని లోటని పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో దుర్గారావు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉన్నా మాట్లాడుతూ.... దుర్గారావు పార్టీలో కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ కడవరకు కమ్యూనిస్టుగానే బ్రతికాడన్నారు. దుర్గారావు కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. నివాళులరించిన వారిలో పార్టీ జిల్లా



నాయకులు సామినేని రామారావు, మండల కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, మండల కమిటీ సభ్యులు తోటకూరి వెంకటనర్సయ్య, వత్సవాయి జానకిరాములు, ఆలస్య రవి, ఎంపీటీసీ సభ్యురాలు మునుకుంట్ల నాగరత్నం, ఉప సర్పంచ్ యరదేశి వినోద తదితరులు పాల్గొన్నారు.




## 7వ తేదీ నుండి కోయరంగాపురంలో జాతర

*అశ్వారావుపేట రూరల్, మార్చి 3 (ప్రభాతవార్త):*
మండల పరిధిలోని కోయరంగాపురం గ్రామంలో వెంచేసి ఉన్న శ్రీ సమ్మక్క సారలమ్మ వార్ల 3వ జాతర మహోత్సవ వేడుకలు ఈనెల 7వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి. మూడు రోజుల పాటు నిర్వహించే జాతర వేడుకలకు ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఆఖరి తేదీ గురువారం రోజున భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం ఉంటుందని కావున భక్తులు జాతర వేడుకల్లో అధిక సంఖ్యలో పాల్గొనాలని కమిటీ సభ్యులు కోరారు.

## గ్రామీణ వైద్యుల మండల కమిటీ ఎన్నిక



*అన్నపురెడ్డిపల్లి, మార్చి 03, (ప్రభాతవార్త*
గ్రామీణ వైద్యుల సహాయక సంఘం మండల నూతన కమిటీని శుక్రవారం మండల కేంద్రంలోనిఅంకమ్మతల్లి దేవాలయ ప్రాంగణంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ ఎగ్జిక్యూటివ్‌మెంబర్ వాహిద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షునిగా రహీం, ఉపాధ్యక్షునిగా రంగారావు, ప్రధాన కార్యదర్శిగా నాగరాజు, కోశాధికారిగా మీరాలతో పాటు మిగిలిన కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని ఆర్.యం.పిలు పాల్గొన్నారు.

## పామాయిల్ తోటలను పరిశీలించిన జిల్లా అధికారులు



*అన్నపురెడ్డిపల్లి, మార్చి 03, (ప్రభాతవార్త*
మండలంలో 2021-22, 2022-23 ఆర్థిక సంవత్సరంలో నూతనంగా సాగు చేస్తున్న పామాయిల్ మొక్కలను, సబ్సిడీలో వచ్చిన డ్రిప్ పైపులను శుక్రవారం జిల్లా ఉద్యానవన శాఖాధికారి మరియన్న, ఉమ్మడి జిల్లాల నాబార్డ్ ఎ.జి.యం సుజిత్ కుమార్ పరిశీలించారు. అన్నపురెడ్డిపల్లి, అబ్బుగూడెం, రాజాపురం, నామవరం, కట్టుగూడెం గ్రామాలలోని పామాయిల్ తోటలను పరిశీలించి పామాయిల్ ప్రాముఖ్యత, అంతర్ పంటల విధానం, చీడ పీడల నివారణ, ఎరువులు వేసే పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం బుచ్చన్నగూడెం గ్రామంలో గోద్రేజ్ ఆయిల్ ఫామ్ నర్సరీని సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. వీరి వెంట ఉద్యాన శాఖాధికారి సందీప్,సిబ్బంది విజయ్‌కుమార్, నర్సింహారావు తదితరులు ఉన్నారు.

## మూడవ రోజున రెక్కల రామక్క దేవునికి మొక్కులు

*ఆళ్ళపల్లి (ప్రభాతవార్త):*
కొమరం వంశీకులు పూర్వకాలం నుండి రెక్కల రామక్క దేవుడి జాతర కొమరం వంశీకులు చేసుకుంటూ ఈ తరంలో ఉన్న కొమరం వంశీకులు అంగరంగ వైభవంగా రెక్కల రామక్క దేవుడి జాతరను మహా అద్భుతంగా డీజే, కలర్ లైటింగ్‌తో ఆదివాసీ జీవనశైలి నృత్యాలతో డప్పు సప్పుళ్లతో ఘనంగా అంగరంగ వైభవంగా మండలంలో మహాజాతరగా నిలిచింది. శుక్రవారం చివర రోజు రెక్కల రామక్క దేవుడికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

## పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలి : బిఆర్ఎస్ డిమాండ్



*కారేపల్లి, (ప్రభాతవార్త), మార్చి 3*

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించాలని కోరుతూ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం కార్యకర్తలు, నేతలతో భారీ ర్యాలీ నిర్వహించి రహదారిపై నిరసన కార క్రమం చేపట్టారు. స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద కట్టెల పొయ్యి వెలిగించి వంటావార్పు చేసి తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన అనంతరమే ప్రజలు భారీగా వినియోగించే గ్యాస్ సిలిండర్ ధరలను పెంచడం ఆనవాయితీగా చేస్తుందని ఎద్దేవా చేసారు. గృహ అవసరాల సిలిండర్కు రూ. 50, కమర్షియల్ సిలిండర్కు రూ. 350 పెంచిందని మహిళా దినోత్సవం రోజున బిజెపి ప్రభుత్వం ధరలను పెంచటం వారి అసమర్థ విధానాలకు నిదర్శనమన్నారు. గతంలో రూ. 400 ఉన్న సిలిండర్ ధర నేడు రూ. 1200కు చేరుకుందన్నారు. రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వ పనితీరుకు ప్రజలే గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల, వైస్ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, మాజీ అధ క్షులు తోటకూరి రాంబాబు, మాజీ కార్యదర్శి అజ్మీర వీరన్న, బిసి సంఘం అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, పేరుపల్లి సర్పంచ్ అజ్మీర నాగేశ్వరరావు, సర్పంచ్ల సంఘ అధ్యక్షులు భూక్యా రంగారావు, ఎర్రబెల్లి రఘు, బానోతు కోటి, తోటకూరి శోభారాణి, మాజీ ఎంపిపి బానోతు పద్మావతి, మహిళా ఉపాధ్యక్షురాలు పప్పుల నిర్మల, ఆదెర్ల అరుణ, మర్సకట్ల రోశయ్య తోగర శ్రీను, వీరన్న (చక్రం), భాస్కర్ నాయక్, బిందెరమేష్, షంషుద్దీన్, షఫి, చెవుల చందు, మత్రూనాయక్, రాంకిషోర్, రాము, సోందు తదితరులు పాల్గొన్నారు.

## గృహిణీలకు గుదిబండగా మారిన గ్యాస్ సిలిండర్ ధరలు



*కారేపల్లి, (ప్రభాతవార్త), మార్చి 3*

కేంద్ర ప్రభుత్వం గ్యాస్సిలిండర్ ధరలను పెంచి గృహిణీలకు పెంచిన సిలిండర్ ధరలు బారంగా మారాయని రాష్ట్ర కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, పిసిసి సభ్యులు ధారావత్ భద్రునాయక్, ఎంపిటిసి భూక్యా పార్వతిలు అన్నారు. కారేపల్లిలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ గతంలో సిలిండర్ దర రూ. 400 ఉండగా నేడు కేంద్రంలో మోడీ ప్రభుత్వం రూ. 1300లకు పెంచిందన్నారు. మధ్య తరగతి నిరుపేద కుటుంబాలకు పెంచిన సిలిండర్ ధరలు పెనుభారంగా మారాయిన్నారు. గత కొన్నేళ్లుగా బిజెపి ప్రభుత్వం రాష్ట్రాల ఎన్నికల అనంతరం గ్యాస్ ధరలు పెంచడం షరా మామూలైందన్నారు. అదేవిధంగా పిసిసి అధ్యక్షులు రేవంత్రెడ్డిపై బిఆర్ఎస్ కార్యకర్తలచే జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ. 500లకే గ్యాస్ సిలిండర్ను అందజేయడంతో పాటు రైతులకు రూ. 2లక్షల ఋణమాఫీ సౌకర్యం కల్పిస్తుం న్నారు. రైతుబంధు పథకం కింద ఎకరాకు రూ. 15వేలు అందజేయడంతోపాటు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తుందన్నారు. కేంద్రంలో బిజెపికి, తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వాలకు తగు సమయంలో ప్రజలే గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గద్దం వెంకటేశ్వర్లు, సురేందర్ మణియార్, పులసం భద్రం, గుండ్ల జగన్నాధం, ఈసాల చాయాదేవి, వెంకటేశ్వర్లు, శ్రావణ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యానికి అనుగుణంగా నడుచుకోవాలి



*కారేపల్లి, (ప్రభాతవార్త), మార్చి 3*

విద్యార్థులు తమ ఎంచుకున్న లక్ష్యానికి అనుగుణంగా నడుచుకోవాలని సింగరేణి ఎంపిపి మాలోతు శకుంతల,సిడిపిఓ దయామణి, ఎంపిడిఓ చంద్రశేఖర్, జడ్పిటిసి వాంకుడోతు జగన్లు అన్నారు. కస్తూరి బా విద్యాలయంలో సిడిపిఓ దయామణి సహకారంతో క్రియా చారిటీ ఫౌండర్ సరోజిని రేఖలు రెండు నెలల క్రితం అమ్మాయిల ఉన్నత విద్యకోసం ఏదైనా భవిష్యత్కార్యక్రమం చేపట్టాలని సిడిపిఓను కోరగా సింగరేణి మండలం కస్తూరిబా విద్యాలయంలో విద్యార్థినీలకు ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. ఈ క్రమంలో కంప్యూటర్, ప్రొజెక్టర్, ప్రింటర్ కేవలం వారం రోజుల వ్యవధిలో కళాశాలకు అందజేసారు. భవిష్యత్లో విద్యార్థినీలకు పోటీ పరీక్షలకు చదువుకునేందుకు శిక్షణ కార్యక్రమాలకు తమ వంతు సహకారాన్ని అందజేయనున్నారు. కంప్యూటర్ ప్రొజెక్టర్ను శుక్రవారం ఎంపిపి మాలోతు శకుంతల, సిడిపిఓ దయామణి, ఎంపిడిఓలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నతి కోసం క్రియా స్వచ్ఛంధసంస్థ తమ వంతు సహకారం అందజేయడం అభినందనీయమన్నారు. సంస్థ నిర్వాహకురాలు రేఖ చిన్నవయసులోనే ఉన్నత చదువులు చదివి అమెరికా వంటి దేశాలలో ఉద్యోగ రీత్యా సేవా కార్యక్రమాల్లో పాల్గొనటం మార్గదర్శకంగా ఉందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, సర్పంచ్లు ఆదెర్ల స్రవంతి, మాలోతు కిషోర్, ఐసిడిఎస సూపర్వైజర్లు రమాదేవి, రాధ, రోహిణి, సుభద్ర, పుష్పావతి, కస్తూరిబా ప్రత్యేక అధికారి ఝాన్సీ సౌజన్య, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డోలమైట్ మైన్ సహకారంతో కారేపల్లిలో పబ్లిక్ టాయిలెట్ల ఏర్పాటు



*కారేపల్లి, (ప్రభాతవార్త), మార్చి 3*

విశాఖ పట్నం స్టీలు ప్లాంటు అనుబంధ సంస్థ, మాదారం డోలమైట్ మైన్ యాజమాన్యం సహకారంతో కారేపల్లి బస్టాండ్ సెంటర్ వద పబ్లిక్ టాయిలెట్ నిర్మాణం శుక్రవారం ప్రారంభించారు. ప్రజల సౌకర్యం కోసం మాదారం డోలమైట్ యాజమాన్యం సుమారు ఏడున్నర లక్షల వ్యయంతో పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటుచేయనున్నారు. దీనికి సంబంధించి బస్టాండ్ సెంటర్ వద్ద గల ప్రభుత్వ భూమిలో ఎంపిక చేసిన స్థలంలో నిర్మాణపనులు ప్రారంభించారు. ప్రతి నిత్యం మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే వారికి పబ్లిక్ టాయిలెట్లు లేకపోవడంతో పడుతున్న ఇబ్బందులను ఎంపిడిఓ చంద్రశేఖర్ డోలమైట్ యాజమాన్యాన్ని సంప్రదించగా సిఎస్ఆర్నిధుల నుండి టాయిలెట్ నిర్మాణానికి నిధులు మంజూరి చేసారు. ఈ కార్యక్రమంలో డోలమైట్ మైన్స్ సినియర్ మేనేజర్ చిట్టిరాజు, సివిల్ మేనేజర్ సివి నారాయణ, ఎంపిపి శకుంతల, ఎంపిడిఓ చంద్రశేఖర్, ఎంపిఓ రాజారావు, సింగరేణి స ర్పంచ్ ఆదెర్ల స్రవంతి, ఎంపిటిసి ఇమ్మడి రమాదేవి, కిలారు వెంకటేశ్వర్లు, తురక నారాయణ, వై ప్రకాష్, బొల్ల స్వామి, పంచాయతీ కార్యదర్శి నాగమణి పాల్గొన్నారు.

### రెండో వార్డు స్మశానవాటికను పరిశీలించిన కమీషనర్ అనిత

*వైరా, మార్చి03,(ప్రభాతవార్త):*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డు స్మశానవాటికను వైరా మున్సిపాల్ కమీషనర్ అనిత ఆ వార్డు కౌన్సిలర్ బత్తుల గీతతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్మశానవాటిక వదనద సమస్యలను, స్మశానవాటిక ఆక్రమణ గురించి కమీషనర్కు కౌన్సిలర్ బత్తుల గీత వివరించారు. వార్డులో ఎవరైనా చనిపోతే దహనసంస్కరణలు చేసేందుకు ప్రజలు పడుతున్న ఇబ్బందులను గతంలో స్మశానవాటిక కోసం కేసులను నమోదు అయిన విషయాన్ని కౌన్సిలర్ గీత కమీషనర్కు వివరించారు. స్మశానవాటిక సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాన, ఆక్రమణల విషయంలో రెవెన్యూ అధికారులను కలిసి సమస్యను వివరించి వారికి వినతిపత్రం అందించాలని కమీషనర్ అనిత అక్కడున్న కౌన్సిలర్తో పాటు వార్డు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపాలిటీ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.




### రహదారిని పరిశీలించిన జిల్లా మైన్స్ అధికారులు



*కారేపల్లి, (ప్రభాతవార్త), మార్చి 3*

సింగరేణి మండలం మాదారం-కారేపల్లి రహదారి మార్గాన్ని జిల్లా మైన్స్ ఎడి రంగనాథ్ , ఎంపిఓ పరిశీలించారు. ఇటీవల మాదారం కారేపల్లి గ్రామాల మధ్య గల బిటి రహదారి మరమ్మత్తులు చేపట్టాలని కోరుతూ మాదారం ఎంపిటిసి బాగం రూపా నాగేశ్వరరావు, మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్నాయక్, బిఆర్ఎస్ నేతలు ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి గౌతమ్కు వినతిపత్రం అందజేసారు. ఈ క్రమంలో జిల్లా మైన్స్ ఎడి రంగనాథ్ను రహదారిని పరిశీలించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించిన క్రమంలో రహదారి మార్గాన్ని పరిశీలించారు ఇటీవల జిల్లా కలెక్టర్ భవన సముదాయానికి మరం తోలకాలు జరిపిన క్రమంలో రహదారి మార్గం దెబ్బతిందని ఎంపిటిసి,గ్రామస్తులు కలెక్టర్కు వినతిపత్రం అందజేసిన క్రమంలో ఈ రహదారిని పరిశీలించారు మైన్స్ అధికారులు, ఎంపిఓ రాజారావులు పరిశీలించారు. మైన్స్ ఎడి రంగనాథ పిఆర్ ఎఇకి రహదారిక సంబంధించిన ప్రతిపాదనలు అందజేయాల్సిందిగా ఆదేశించారు. ఈ కార క్రమంలో మైన్స్అధికారి చిట్టి రాజు,బాగం నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి సురేష్, వడ్డె వెంకటేశ్వర్లు, గుర్రం నరసయ్య, జడల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### చిన్నారిని ఆశీర్వదించిన మదన్లాల్



*వైరా, మార్చి03,(ప్రభాతవార్త):*

5వ వార్డులో అనంత వెంకటేశ్వరరావు, కళావతి దంపతుల మనువడు భవదీప్ అన్నప్రసన్న వేడుకలో పాల్గొన్న వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్లాల్ చిన్నారి భవదీప్ను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో మాజీ మార్కెట్ చైర్మన్ గుమ్మా రోశయ్య, కౌన్సిలర్ మాదినేని సునీతప్రసాద్, చుండూరి కోటేశ్వరరావు, మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, మేదరమెట్ల శ్రీనివాసరావు,మేదూరి రామారావు, కారుకొండ బోస్ తదితరులు పాల్గొన్నారు.

### రైతులకు క్షేత్ర ప్రదర్శన



*వైరా, మార్చి03,(ప్రభాతవార్త):*

వైరా మండలం ముసలిమడుగు గ్రామంలో కోరమాండల్ కంపెనీ వారు రైతులకు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కోరమాండల్ కంపెనీ వారు హర్వంత అనే సరికొత్త కీటకనాశిని గురించి వివరించారు. ఈ హర్వంత మందును అదే గ్రామానికి చెందిన సిహెచ్.శ్రీనివాసరావు పొలంలో ట్రయల్స్ చేశారు. మార్కెటింగ్ మేనేజర్ రాకేష్ మాట్లాడుతూ హర్వంత కీటకనాశిని కాండం తొలచు పురుగు, ఆకుముట్టూ పురుగు పైన ప్రభావంతంగా పనిచేసిందని, రైతులందరికి క్షేత్రస్థాయిలో మందు ఫలితాన్ని చూపిస్తూ వివరించారు. ఈ మందుని వచ్చే సంవత్సరం మార్కెట్లోనికి విడుదల చేస్తున్నట్లు ఆల్ ఇండియా మార్కెటింగ్ హెడ్ సతీష్ తివారి తెలిపారు. ఈ మందుని త్వరగా మార్కెట్లోకి తీసుకురావాలని, రైతులందరూ కోరారు. ఈ కార్యక్రమంలో కోరమాండల్ కంపెనీ ఆల్ ఇండియా మార్కెటింగ్ హెడ్ సతీష్ తివారి, మార్కెటింగ్ మేనేజర్ రాకేష్, సీనియర్ ఆఫీసర్ రవీందర్, ఫీల్డ్ స్టాఫ్ శ్రీనివాస్రెడ్డి, వై.నరేష్, ఆర్.నరేష్, రైతులు పాల్గొన్నారు.

# పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి





పెనుబల్లి, మార్చి 03, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం మరోసారి గ్యాస్ ధరలు పెంచడంపై నిరసన, ధర్నా కార్యక్రమాలు నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పిలుపు మేరకు మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం వియం. బంజర్ రింగ్ సెంటర్లో కేంద్ర బిజేపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఖాళీ సిలిండర్లతో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, మండల ఎంపిపి లక్కినేని అలేఖ్య వినీల్, జట్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, వియం. బంజర్ గ్రామ సర్పంచ్ భూక్య పంతులి, పెనుబల్లి గ్రామ సర్పంచ్ తావు నాయక్, పెనుబల్లి ఎంపిటిసి చీపు లక్ష్మీకాంతం, మండల పార్టీ ఉపాధ్యక్షులు కొత్తగుండ్ల అప్పారావు, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి భూక్య ప్రసాద్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు మందడపు అశోక్ కుమార్, ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు కనగాల సురేష్‌బాబు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు లగడపాటి శ్రీనివాస్, చీకటి రామారావు, వంగా చంద్రశేఖరరావు, నీలాద్రి ఆలయ పాలకమండలి సభ్యులు వంగా సురేష్ (చిన్నపండు), తేళ్ళూరి నాగేశ్వరరావు, చలపతిరావు, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె. గౌస్, యలమర్తి శ్రీనివాసరావు, మండల ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కోమటి వెంకటేశ్వరరావు, కోమటి ప్రసాద్, గువ్వల వెంకటరెడ్డి, మండాలపాడు సర్పంచ్ తాతారావు, వియం. బంజర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ గ్రామకార్యదర్శి గోదా శ్రీనివాసరావు, గంధం దుర్గయ్య, మండల బీఆర్ఎస్ పార్టీ మహిళా శ్రేణులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కట్టెల పొయ్యితో రహదారిపై మహిళలు.. వంటా వార్పు



కల్లూరు, మార్చి 03, ప్రభాతవార్త

కేంద్ర బిజేపి ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ, ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో పట్టణంలో అంబేద్కర్ ప్రధాన సెంటర్‌లో మహిళలు, బీఆర్ఎస్ నాయకులు ఖాళీ గ్యాస్ బండలతో రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. గృహ ఉపయోగకర గ్యాస్ సిలిండర్లపై, వాణిజ్య గ్యాస్ సిలిండర్లపై పెరిగిన ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, రై.స.స. మండల కన్వీనర్ డా. లక్కినేని రఘు, ఎఎంసి చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, జట్పీ మండల కోఆప్షన్ సభ్యులు ఎండి. ఇస్మాయిల్, షేక్ కమ్లి, మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, మండల సెక్రటరి కొరకొప్పు ప్రసాద్, శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయ కమిటి చైర్మన్ గుర్రం శ్రీనివాసరావు, ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు పసుమర్తి రాంబాబు, నాయకులు మేకల కృష్ణ, కల్లూరు మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు సింగిశాల ప్రసాద్, రావి సూర్యనారాయణ, ధరావత్ మోహన్ నాయక్, సీహెచ్. కిరణ్, జర్పుల రాములు, మండల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తల్లాడలో గ్యాస్ సిలిండర్లతో నిరసన



తల్లాడ, మార్చి 03, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచటాన్ని నిరసిస్తూ తల్లాడలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో శుక్రవారం గ్యాస్ సిలిండర్‌లతో నిరసన చేపట్టి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఆర్‌సిఎం చర్చి నుండి ప్రదర్శనగా తరలివచ్చి రింగ్‌రోడ్ సెంటర్ వద్ద మోడి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సండ్ర మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహిళల పట్ల చిన్నచూపు చూస్తూ గ్యాస్ సిలిండర్లను మూడు రెట్లకు పెంచిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయిలో పేదలను మరింత దయనీయ స్థితిలోనికి నెట్టే విధంగా పాల్పడుతుందని కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన పరిస్థితి ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొడ్డా శ్రీను, జట్పీటీసీ దిరిశాల ప్రమీల, వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, కుర్నవల్లి సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్‌రెడ్డి, కేతినేని చలపతి, మువ్వా మురళీధరరావు, డి. వెంకటలాల్, దగ్గుల శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌లు జొన్నలగడ్డ కిరణ్, పద్దం నిర్మల, అయిలూరి లక్ష్మీ, శీలం కోటారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం

ఎర్రుపాలెం, మార్చి 3, ప్రభాతవార్త :

ఎర్రుపాలెం రెమిడిచర్ల గ్రామంలో గురువారం రాత్రి జరిగిన శ్రీ గంగా బ్రహరాంబిక సమేత శ్రీ సిదనఇద మల్లేశ్వర దేవస్దానం స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ







మహోత్సవం అనంతరం మహాఅన్నదానం గ్రామస్తుల సహాయ సహకారములతో జరిపించారు. ఈ కళ్యాణ మహోత్సవ వేడుకలో దేవాలయ అర్చకులు నవులూరు సీతారామాంజనేయ శర్మ, చైర్మన్ బర్రా సదాలక్ష్మి, కమిటి సభ్యులు సీహెచ్ రామకోటగేశ్వరరావు, ఆలయ మేనేజర్, వేలాది గ్రామస్తులు సమక్షంలో నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఉత్సవ మూర్తులను రేమడిచర్ల పురవీధులలో భక్తులకు ఊరేగింపుగా కనువిందు గావించారు.





## చిన్నారిని ఆశీర్వదించిన సండ్ర



కల్లూరు, మార్చి 03, ప్రభాతవార్త

ఖమ్మం పట్టణం ఆర్‌కె. రెడ్డి ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం జరిగిన సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య రథసారథి చిరంజీవి–చందన దంపతుల కుమారుడు మాస్టర్ దైవిక్ మొదటి పుట్టిన రోజు వేడుకల్లో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యతో పాటు, కల్లూరు మండల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొని మాస్టర్ దైవిక్‌ను ఆశీర్వదించి, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, డిసిసిబి డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, మండల యూత్ అధ్యక్షుల పెడకంటి రామకృష్ణ, మండల సెక్రటరి కొరకొప్పు ప్రసాద్, మండల రైతు సంఘం అధ్యక్షులు కర్నాటి జయబాబురెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## షర్మిలమ్మతోనే సువర్ణ పాలన సాధ్యం

**- వైఎస్సార్ టిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ గడిపల్లి కవిత**



తల్లాడ, మార్చి 03, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో సువర్ణ పాలన రావాలంటే వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్. షర్మిలమ్మతోనే సాధ్యం అని ఆ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ గడిపల్లి కవిత అన్నారు. శుక్రవారం తల్లాడలో పార్టీ మండల అధ్యక్షుడు వడ్డే రామారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. షర్మిలమ్మ పాదయాత్ర చేస్తూ ప్రజల్లో దూసుకుపోతుంటే అధికార ప్రభుత్వం ఓర్వలేక అనేక కుట్రలు పన్నుతుందన్నారు. వీటన్నింటిని ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారని రానున్న రోజుల్లో వారికి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు వడ్డే రామారావు, బండి బాలశౌరి, బొగ్గుల కృష్ణారెడ్డి, కోసూరు రామారావు, బొంతు వేణు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అంతర్గత రహదారుల నిర్మాణాలు



కల్లూరు, మార్చి 03, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని 31 గ్రామపంచాయితీలలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలు ముమ్మరంగా కొనసాగుతున్నవి. కల్లూరు మండల పరిధిలోని బత్తులపల్లి, కప్పలబంధం, పడమర లోకారం, పుల్లయ్య బంజర, పేరువంచ, ముచ్చవరం, చంద్రుపట్ల, చిన్నకోరుకొండి, పెద్దకోరుకొండి, మర్లపాడు, చెన్నూరు, ఎర్రబంజర తదితర గ్రామాల్లో రూ. 10 కోట్లతో ఈజీఎస్ డిఎంఎఫ్టి నిధుల ద్వారా నిర్మాణాలు గ్రామాల్లో ముమ్మరంగా కొనసాగుతున్నాయి. పనులను పంచాయితీ రాజ్ డిఈ రాంబాబు, ఏఈ వెంకటేశ్వరరావు తదితరులు పరిశీలిస్తున్నారు.

# మనఊరు-మనబడితో విద్యావిప్లవం ప్రారంభం

నేలకొండపల్లి, మార్చి 3 ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్రంలో మనఊరు-మనబడితో గొప్ప విద్యావిప్లవం ప్రారంభమైందని రాష్ట్ర ఎడ్యుకేషన్ వర్క్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ చైర్మన్ రావూరి శ్రీధర్‌రెడ్డి వెల్లడించారు. కార్పోరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందని ఆయన చెప్పారు. మనఊరు-మనబడి క్రింద ఎంపికైన నేలకొండపల్లి లోని సింగారెడ్డిపాలెం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. మనఊరు-మనబడి క్రింద సింగారెడ్డిపాలెం పాఠశాలలో దాదాపు రూ.9లక్షలతో పాఠశాలలో జరుగుతున్న వంటగది, తరగతి గదులు, టాయిలెట్స్ మరమ్మత్తు పనులను పూర్తి చేయడం పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేసారు. ఈ



సందర్భంగా స్థానిక విలేకరులతో రాష్ట్ర ఎడ్యుకేషన్ వర్క్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ చైర్మన్ రావూరి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ మనఊరు-మనబడి కార్యక్రమంను రాష్ట్రంలో మూడు విడతలుగా 26వేల పాఠశాలలో అభివృద్ధి పనులకు గాను రూ.9వేల కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని ఆయన చెప్పారు. ఇందులో భాగంగా తొలి విడతగా ఖమ్మం జిల్లాలో 426 ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనులను ప్రారంభించారని ఆయన చెప్పారు. దాదాపు 60శాతం పనులు పూర్తి చేసారని ఆయన చెప్పారు. మిగతా పనులు మే31వ తేదీ లోపు పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రపంచంతో పోటీ పడేలాగ పాఠశాలలను ఆధునీకరణ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణకు గ్రామ ప్రముఖులు, పూర్వ విద్యార్థుల సమ్మేళనాలతో కల్పి సహాయ సహకారాలు అందించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమేశ్వరశర్మ, స్థానిక సింగారెడ్డిపాలేం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యం గ్యాస్ ధరలు పెంచుతూ సామాన్యుని నడ్డి విరుస్తున్న మోడీని గద్దె దించాలి

### వైరాలో వామపక్ష మిత్రులతో కలిసి నిరసనలో ఎమ్మెల్యే రాములునాయక్

వైరా, మార్చి03,(ప్రభాతవార్త):
కేంద్రాన్ని పరిపాలిస్తున్న బిజెపి పార్టీ గత ఎనిమిది ఏళ్ళ నుంచి నిరంతరం గ్యాస్ ధరలు పెంచుతూ మహిళల కళ్ళలో కన్నీళ్ళు పెట్టిస్తుందని, సామాన్యుడి జీవించడానికి భయపడేలా వంట గ్యాస్ ధరలు, వాణిజ్య గ్యాస్ ధరలు భయంకరంగా పెంచుకుంటూ పోతూ





ఉందని భారసా పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం, ధరల పెంచుట నిరసిస్తూ వామపక్ష మిత్రులు, సోదరులు, సిపిఐ, సిపిఎంతో కలిసి వైరా మండల కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వైరా నియోజకవర్గంలో శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ ఆధ్వర్యంలో వామపక్ష మిత్రులతో కలిసి వైరా రింగు రోడ్డు సెంటర్ నందు భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఖాళీ గ్యాస్ బండలు, కట్టెలతో పొయ్యిలు వెలిగించి మహిళలతో కలిసి పెద్ద ఎత్తున నిరసన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలతో పాటు సామాన్యుడిని నడ్డివిరుస్తూ ఎలా బ్రతకాలి జీవుడా అని భయపడే పరిస్థితులు కల్పిస్తున్నటువంటి ఈ కేంద్ర ప్రభుత్వాన్ని బిజెపి ప్రభుత్వాన్ని రాబోయే రోజుల్లో మహిళలు గట్టి బుద్ధి చెబుతారని అన్నారు. అంతక ముందు క్యాంపు ఆఫీస్ నుంచి ప్రత్యేక గిరిజన మహిళలతో, బిందెలతో ర్యాలీగా రింగు రోడ్డుకు దగ్గర కట్టెలతో వంట వార్పు చేపట్టారు. ఈక ఆర్యక్రమంలో వైరా మార్కెట్ చైర్మన్ బిడికె.రత్నం, మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, ఎంపిపి వేల్పుల పావని, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్‌మహ్మద్, జిల్లా దిశ కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావు, సిపిఎం జిల్లా నాయకులు బొంతు రాంబాబు, సిపిఐ నాయకులు రాఘవరావు, వైరా పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, వైరా మడల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, సోషల్ మీడియా కన్వీనర్ మోటపోతుల సురేష్, వైరా పట్టణ మహిళా అధ్యక్షురాలు బానోతు సక్కుబాయి, మున్సిపాల్ కోఆప్షన్ సభ్యులు అప్ప సురేష్, షేక్ బీబాసాహెబ్, జిల్లా నాయకులు పసుపులేటి మోహన్‌రావు, సీనియర్ నాయకులు డాక్టర్ కోటయ్య, వనమా విశ్వేశ్వరరావు, ఏదునూరి పద్మజ, దారెల్లి పవిత్రకుమారి, మాదినేని సునీత, చల్లగుండ్ల నాగేశ్వరరావు, తడికమళ్ళ నాగేశ్వరరావు, ఇమ్మడి రామారావు, దేవాలయం చైర్మన్ ఎనగంగి కృష్ణ, పట్టణ నాయకులు మరికంటి శివ, ఏదునూరి శ్రీను, హనుమంతరావు, మురళి, మండల కోశాధికారి మెరుగు రత్నరాజు, ఎంపిటిసి తడికమళ్ళ నాగేశ్వరరావు, చావల సురేష్, మండల యువజన విభాగం అధ్యక్షులు జవ్వాజి నాగరాజు, యువజన నాయకులు చల్లా సతీష్, దాసరి శ్రీను, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, సాదం రామారావు, అనిత, ఎంపిటిసిలు, సౌజన్య, నాగేశ్వరరావు, పానంగులపాటి కోటేశ్వరరావు, వాసు, లక్ష్మయ్య, గంజి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు మెచ్చిన నాయకుడు పొంగులేటితోనే ప్రయాణం

-రైతుబంధు సమితి పదవికి చావా శివరామకృష్ణ రాజీనామా- సహకరించిన ఎమ్మెల్యే కందాళ, ఎమ్మెల్సీ మధుకి కృతజ్ఞతలు

తిరుమలాయపాలెం, , ప్రభాతవార్త
రానున్న రోజుల్లో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తోనే తన ప్రయాణమని ఆయన నిర్ణయమే తనకు శిరోధార్యమని రైతుబంధు సమితి మండల కన్వీనర్ చావా శివరామకృష్ణ శుక్రవారం తెలిపారు. కొక్కిరేణి స్టేజి వద్ద విలేకరుల సమావే శంలో మాట్లాడుతూ. రైతుబంధు సమితి మండల కన్వీనర్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. రాజీనామా పత్రాన్ని అందజేశారు. తనను గౌరవించి రైతుబందు సమితి మండల కన్వీనర్‌గా నియమించి ప్రజలకు సేవ చేసే అదృష్టం, అవకాశం కల్పించి, సహకరించిన ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డికి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాత మధుకి కృతజ్ఞతలు తెలిపారు. జెండాలు ఏజెండాలు పక్కన చెట్టి



తండ్రి సమానులైన మాజీ ఎంపీ పొంగులేటి పై ఉన్న అభిమానం, అనుబంధం దృష్ట్యా ఆయన వెంటే తన ప్రయాణమని తేల్చి చెప్పారు.

**- ఆత్మీయ పిలుపు సమ్మేళనం...**

ఈ నెల 5న కొక్కిరేణి స్టేజీ సమీపంలోని కోల్డ్ స్టోరేజ్ వద్ద నిర్వహించనున్న పొంగులేటి ఆత్మీయ పిలుపు సమ్మేళనాన్ని అభిమానులు జయప్రదం చేయాలని చావా శివరామకృష్ణ పిలుపునిచ్చారు. పొంగులేటి



శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఈ సమెమ్మళనానికి పాలేరు నియోజకవర్గంలోని నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పార్టీలకతీతంగా పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మద్ది కిషోర్‌రెడ్డి, అశోక్‌నాయక్, వెంకటేశ్వరరావు, కొక్కొరేణి ఉపసర్పంచ్ సిరిగద్దె ఉపేందర్‌రెడ్డి, దొడ్డి సాంబయ్య, సైదా, బెల్లం రాము తదితరులు పాల్గొన్నారు.




## హాస్పిటల్‌కు నూతన జనరేటర్ వితరణ



నేలకొండపల్లి, మార్చి 3 ప్రభాతవార్త:
బంగారు ఆభరణాల సంస్థ జోయాస్‌లూకాస్ ఫౌండేషన్ ఖమ్మం బ్రాంచ్ ఆధ్వర్యంలో రూ.5.50లక్షలు విలువ గల నూతన జనరేటర్‌ను శుక్రవారం నేలకొండపల్లి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంకు వితరణగా అందచేసారు. ఈ నూతన జనరేటర్‌ను నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, జోయాలుకాస్ ఆర్ఎం రాబిన్‌తంబి ప్రారంభించారు. ఈ సందర్భంగా జోయాలుకాస్ ఆర్ఎం రాబిన్‌తంబి మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్‌లో విద్యుత్ సరఫరాలో ఆటంకం ఏర్పడినా వైద్య సేవలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా నిరంతరం కొనసాగేందుకు గాను తమ సంస్థ జనరేటర్‌ను అందచేసిందని ఆయన చెప్పారు. అనంతరం జోయాలూకాస్ సంస్థ ప్రతినిధులను హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జోయాలూకాస్ సంస్థ ఖమ్మం మేనేజర్ మణికంఠ, నేలకొండపల్లి ఎస్సై జి.స్రవంతి, స్థానిక సిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కే.రాజేష్, డాక్టర్ ప్రకాష్, హాస్పిటల్ ల్యాబ్ టెక్నీషియన్ ఈగ అనిల్‌కుమార్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన గ్యాస్ ధరలపై బీఆర్ఎస్ నిరసన



ముదిగొండ,మార్చి 3, ప్రభాతవార్త :
కేంద్ర ప్రభుత్వం సామాన్యులపై గ్యాస్ సిలిండర్ ధరలను పెంచి మోయలేని భారాన్ని మోపుతుందని మండల బీఆర్ఎస్ అధ్యక్షులు వాచపల్లి లక్ష్మారెడ్డి కేంద్ర ప్రభుత్వంనీ శుక్రవారం విమర్శించారు. ఈ సందర్భంగా పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని పార్టీ అధిష్ఠానం సూచన మేరకు ముదిగొండ ప్రధాన కూడలిలో మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి రాస్తారోకో నిర్వహించి పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతుబంధు అధ్యక్షులు పొట్ల వెంకటప్రసాద్, జిల్లా నాయకులు మందారపు వెంకన్న, మీగడ శ్రీనివాస్‌యాదవ్, బంక మల్లయ్య, తోట ధర్మ, పసుపులేటి వెంకట్, ఉపేందర్, పాల్గొన్నారు.

## ప్రజలను మభ్య పెడుతూ మోసం చేస్తున్న బిఆర్ఎస్

దమ్మపేట, మార్చి 3 ప్రభాతవార్త:
తెలంగాణ ప్రజలు ఒకసారి ఆలోచించాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ మనల్ని ఎలా దోచుకుంటున్నారో గమనించాలని బిజెపి మండల నాయకులు దారా నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన ఒంటెద్దు పోకడగా సాగుతుందన్నారు. కరెంట్ చార్జీలు, ఆర్‌టిసి చార్జీలు, రిజిస్ట్రేషన్ చార్జీలు, ఇంటిపన్నులు పెంచితే అడిగేవోడు లేరని ఎద్దేవా చేశారు. హరితహారం పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఒక్క చెట్టును పెంచక పోయినా, రూ.25వేలు ఉన్న మద్యం టెండర్ ఫీజ్ రూ.2లక్షలు పెంచినా అడిగేవారు లేరన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీకి ప్రతినెల వేల కోట్ల రూపాయలు పంపిస్తున్నా అవి ఎలా ఖర్చు చేస్తున్నారని పట్టించుకునే వారు లేరని అన్నారు. కాని విదేశాల నుండి కొనుక్కొచ్చే పెట్రోల్ డీజిల్, గ్యాస్ ధరలు పెంచితే మాత్రం ఎగేసుకొని ఎగిరెగిరి పడుతున్నారని వ్యాఖ్యానించారు. కేంద్రం పెంచిన ప్రతీ రూపాయి మన అభివృద్ధికి ఉపయోగిస్తుందని కాని రాష్ట్రం పెంచిన పన్నులు మొత్తం కెసిఆర్ కుటుంబం దోచుకుంటుందని అన్నారు. వీటిని ప్రజలు గమనించాలని పేర్కొన్నారు.

# నేత్రానందపర్వంగా సువర్ణ దివ్య వాహనాల ప్రతిష్ట మహోత్సవం

**-శ్రీసీతారామచంద్రస్వామి వార్లను వీక్షించేందుకు పోటెత్తిన భక్తజనం**

**-పండుగ వాతావరణం నెలకొన్న భద్రాచల దేవస్థాన పరిసర ప్రాంగణం**

**భద్రాచలం, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం వారికి ప్రవాస భారతీయ వాసవి సంఘం ఆధ్వర్యంలో నూతన సువర్ణ ద్వాదశ దివ్యవాహనాలను సమర్పించిన విషయం విధితమే. ఈ సందర్భంగా శుక్రవారం సువర్ణ ద్వాదశ వాహనాల ప్రతిష్ట మహోత్సవాన్ని వేదపండతులు, అర్చకులు మురళీకృష్ణమాచార్యులు, సీతారామానుజాచార్యులు, శ్రీమన్నారాయణచార్యులు, రామ్‌స్వరూప్‌లు నేత్రానందపర్వంగా నిర్వహించారు. ముందుగా ఉదయం అర్చకస్వాములు విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం నిర్వహించి రుత్తివరసంరక్షాబంధనం, పుష్పాంకర్ ఆరోపణ, పంచగ వ్యాధివాసం, జలది వాసం, క్షీరాభివాసం, మానోన్మాన హోమం, క్షయనా దివాసం, ప్రాణప్రతిష్ట, మహాపూర్ణాహుతి, కుంభ ప్రోక్షణ నిర్వహించారు. సాయంత్రం 4.30 నిమిషాల నుండి 12 వాహనాలతో స్వామి వారి తిరువీధి సేవ అత్యంత వైభవంగా జరిగింది. తాతగుడి సెంటర్ వద్ద జరుగుతున్న శ్రీస్వామి వారి తిరువీధి సేవలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ద్వాదశ వాహనాలపై ఆశీనులు అయిన శ్రీసీతాలక్ష్మణ సమేత శ్రీరామచంద్రస్వామి వారిని కన్నులారా వీక్షించి తరించారు. బంగారు వాహనాలపై వస్తున్న శ్రీస్వామి వారిని చూసి భక్తులు, చూపరులు మంత్ర ముగ్ధులయ్యారు. అనేక మంది భక్తులు శ్రీస్వామి వారి వాహన పల్లకీలను తమ భుజాలపై మోయడానికి పోటెత్తారు. ఈ మహోత్సవం ఒక పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ వైభవాన్ని వీక్షించిన ఎన్ఆర్ఐ వాసవి అసోసియేషన్ యూఎస్ఏ తరుపున నాయకత్వం వహించిన పందిరి శ్రీనివాస్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు హరిరాయిని, మాజీ ఉపాధ్యక్షులు జయసింహా సుంకు, సునీత రాచంపల్లి, లక్ష్మీకాంబోజి, ట్రస్టీలు, శ్రీరామ్ రంగారావు, ప్రోగ్రాం కో.ఆర్డినేటర్‌లు ఆహ్వాన కమిటీ వారికి ధన్యవాదాలు తెలిపారు. భక్తులకు, వాహన దాతలకు పూర్తి సహాయ సహకారం అందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించుటకు పూర్తి సహకారం అందించిన దేవస్థాన కార్యనిర్వహణాధికాని ఎల్.రమా దేవీకు ఆహ్వానకమిటీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డా.ఎస్. ఎల్. కాంతారావు, జీ.వెంకటాచారి, ఎస్ .ఎన్.వీ. రామారావు, చారుగుళ్ళ శ్రీనివాస్, బండారు కృష్ణయ్య, పాకాల దుర్గాప్రసాద్, వై.సూర్యనారాయణ, జగదీష్, చావా లక్ష్మీనారాయణ, ధనుంజయ్, యశోద రాంబాబు పాల్గొన్నారు.







# సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ

**157 మందికి రూ. 59.96లక్షలు విలువైన చెక్కులు పంపిణీ**

**నేటి వరకు 4276 చెక్కులకు గాను రూ. 18.58కోట్లు పంపిణీ**



**ఖమ్మం కార్పొరేషన్, మార్చి 3, ప్రభాతవార్త**
వివిధ అనారోగ్య కారణాలతో చికిత్స అనంతరం సీఎంఆర్‌ఎఫ్‌కి స్ధానిక ఎమ్మెల్యే పువ్వాడ జఅయ్ కుమార్ సిఫారసు మేరకు ధరఖాస్తు చేసుకుని మంజూరైన చెక్కులను వీడియోస్ కాలనీ క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అందజేశారు. నియోజకవర్గ పరిధిలో మంజూరైన మొత్తం 157మందికి గాను రూ. 59.96లక్షలు విలువైన చెక్కులను స్వయంగా పంపిణీ చేశారు. నేటి వరకు 4276చెక్కులకు గాను రూ. 18.58కోట్ల విలువైన చెక్కులు అందజేయడం సంతోషంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. గతంలో రూ. 10వేలు మంజూరు అయితే చాలా గొప్ప. విషయమన్నారు. స్ధానిక శాసన సభ్యుడిగా ఎన్నికైన నాటి నుండి నేటి వరకు సీఎంఆర్ఎఫన చెక్కుల ప్రవాహం నిర్విరామంగా కొనసాగుతుందని, ఇలానే కొనసాగుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. పేదరికంలో ఉండి అతికష్టం మీద వైద్యం చేయించుకున్న వారికి ఆర్ధిక సహకారం అందించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కల్పించిన మంచి సదవకాశం అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్పత్రిలో కార్పొరేట్ స్ధాయిలో ఉచిత వైద్యం అందిస్తున్నామని, అక్కడక్కడ కొన్ని సందర్బాల్లో అత్యవసర సందర్బాల్లో ఇతర ప్రైవేట్ ఆస్పత్రులలో వైద్యం చేయించుకున్న పేదలకు ప్రభుత్వం చేదోడుగా ఉండాలని సీఎంఆర్ఎఫ్‌ను కల్పించిందన్నారు. ప్రజల సౌకర్యార్ధం క్యాంపు కార్యాలయంలో నిత్యం ఒక వ్యవస్ధ సీఎంఆర్ఎఫ్ కోసమే పని చేస్తుందని ప్రజలు ఈ సౌకర్యాన్ని మరింతగా సద్వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, కార్పొరేటర్లు, పసుమర్తి రాంమోహన్, పాకాలపాటి విజయ, చందా జ్యోతిరెడ్డి, ఎంఎంసీ చైర్మన్ శ్వేత, నాయకులు కన్నం ప్రసన్న, కృష్ణ, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, రుద్రగాని ఉపేందర్, తోట వీరభద్రం, షకీనా, ఇస్సాక్, రఘు తదితరులు పాల్గొన్నారు.



# పోలీసుల అదుపులో ముగ్గురు మావోయిస్టులు

**- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ వినీత్**

**కొత్తగూడెం క్రైం, మార్చి 3 - ప్రభాతవార్త:**
సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఇదనదరు పామేడుదళం సభ్యులు, ఒక మావోయిస్టు పార్టీ సానుభూతి పరుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. శుక్రవారం మద్యాహ్నం 3 గంటల సమయంలో తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర సరిహద్దు గ్రామమైన, పైడిగూడెం గ్రామ సరిహద్దు అటవీ ప్రాంతంలో దుమ్ముగూడెం పోలీస్ సిబ్బంది, సీఆర్‌పీఎఫ్ 212 బెటాలియన్, సీఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన కూంబింగ్ ఆపరేషన్‌లో ముగ్గురిని పట్టుకున్నట్లు తెలిపారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం కిష్టారం పోలీస్ స్టేషన్ పరిధిలోని కామారం గ్రామానికి చెందిన సోడి కామే, సోడి బండు, పలచలమ గ్రామానికి చెందిన సోడి చంటిలు ఉన్నారు. వీరు తెలంగాణ ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర మావోయిస్టు పార్టీ సభ్యులతో కలిసి అనేక సంఘటనల్లో పాల్గొన్నారు. వీరిపైన దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో కూడా పలు కేసులు ఉన్నాయి. అరెస్టు అయిన వారి నుంచి జిలెటన్ స్టిక్స్ 10, ఎలక్ట్రిక్ డిటోనేటర్లు 4, కార్డెక్స్ వైర్ 20 మీటర్లు, ఎలక్ట్రిక్ వైర్ 50 మీటర్లు, బ్యాటరీలు 1, స్టీల్ బకెట్ 1లను స్వాధీనం చేసుకున్నారు.,

# తెలంగాణ సర్కిల్‌లో ప్రథమ స్థానం... దేశంలో ఐదవ స్థానం...

**- పోస్టల్ శాఖలో 21,214 అకౌంట్స్ ఓపెన్**

**కొత్తగూడెం, మార్చి 3 - ప్రభాతవార్త:**
పోస్టల్ శాఖ ద్వారా 21,214 పోస్టల్ అకౌంట్స్ ఓపెన్ చేయడం ద్వారా తెలంగాణ సర్కిల్‌లో ప్రథమ స్థానం, దేశంలో ఐదవ స్థానంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా పోస్టల్ శాఖ సాధించిందని ఖమ్మం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ బి.రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత తపాలా శాఖ దేశవ్యాప్తంగా పోస్టాఫీస్ సేవింగ్స్ బ్యాంకు మహామేళాను ఈ ఏడాది ఫిబ్రవరి 20వ తేదీ నుంచి 28వ తేదీ వరకు మహామేళాను నిర్వహించిందన్నారు. ఉమ్మడి జిల్లాలో 823 పోస్టాఫీస్‌ల ద్వారా 21,214 అకౌంట్లు ఓపెన్ చేయించామని, దీంతో తెలంగాణ సర్కిల్‌లోఉమ్మడి జిల్లా ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఖమ్మం డివిజన్ పరిధిలో 10 సబ్ డివిజన్‌లో ఖమ్మం నార్త్ డివిజన్ 3429 అకౌంట్స్‌ను ఓపన్ చేసి ప్రథమ స్థానంలో నిలువగా, మధిర సబ్ డివిజన్‌లో 3123, ఖమ్మం ఈస్ట్ సబ్ డివిజన్‌లో 2687 పోస్టల్ అకౌంట్లు ఓపెన్ చేశారన్నారు. ప్రతీ ఒక్కరూ పోస్టల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.